నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ శుక్రవారం 20-11-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:27 సంచిక:93 పేజీలు: 4 వెల: రూ.1/-

అభివృద్ధి కావాలో...విద్వేషం కావాలో తేల్చుకోండి

అభివృద్ధిని నమ్మితే మాకు ఓటేయండి
హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీస్తే కఠినంగా వ్యవహరిస్తాం
శాంతిభద్రతల విషయంలో రాజీపడేది లేదు
గ్రేటర్ హైదరాబాద్‌లో గులాబీ జెండా ఎగురేస్తాం
టిఆర్ఎస్ మహిళా మేయర్ ఎన్నికవుతుంది
ఎంఐఎంతో ఎలాంటి పొత్తూ లేదు..మేయర్ పదవి వారికి ఇచ్చేది లేదు
కెసిఆర్ నాయకత్వంలో దూసుకుపోతున్న తెలంగాణ
మీట్‌ద ప్రెస్ లో మంత్రి కెటిఆర్ స్పష్టీకరణ

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): పననిచేస్తున్న టిఆర్ఎస్‌ను మరోమారు గెలిపించడం ద్వారా హైదరాబాద్ అభివృద్ధికి చేయూత ఇవ్వాలని మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌ను గత ఆరేళ్లలో అనేక రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. మేముఅభివృద్ధి చేసామని నమ్మితే ఓటేయండి లేకుంటే శిక్షించండని కెటిఆర్ అన్నారు. అభివృద్ధి కావాలా.. విద్వేషం కావాలో తేల్చుకోవాలన్నారు. అయితే అన్ని రంగాల్లో అభివృద్ధికి కట్టుబడ్డ తమను ప్రజలు ఆదరిస్తారని, గ్రేటర్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమ వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ఒంటిరిగానే పోటీ చేస్తున్నామని, ఎంఐఎంతో పొత్తుగానీ.. ఆ పార్టీకి మేయర్ పదవి అప్పగించడం కానీ జరగదన్నారు. అలాగే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బీసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. హైదరాబాల్‌లో ఎవరైన మతకల్లోలాలు సృష్టిస్తే ఊరుకునేది లేదని పరోక్షంగా బిజెపిని హెచ్చరించారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీట్ ద ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. బీజేపీ గెలిస్తే గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఓ విలేకరి మంత్రి కేటీఆర్‌ను ప్రశ్నించగా.. స్పందించిన ఆయన మాట్లాడుతూ మేమైతే బల్దియా మీద గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. గోల్కొండ మీద ఇప్పటికే సీఎం కేసీఆర్ జాతీయ జెండా ఎగురవేశారని, ఆ విషయం బండి సంజయ్‌కు తెలియనట్టుందని అన్నారు. గోల్కొండపై కాషాయాలు, కషాయాలు ఉండవన్నారు. అక్కడ ఇప్పటికే జాతీయ జెండా ఎగురవేశామన్నారు. ఇప్పుడు బండి సంజయ్ కొత్తగా చేసేదేమీలదన్నారు. గతంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓడిపోతే రాజీనామా చేస్తామని చెప్పారని.. ఈసారి కూడా మళ్లీ ఛాలెంజ్ చేస్తారా? అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. ప్రతిసారి నేనే చేయాలా? ఈసారి వాళ్లు ఎవరైనా సవాల్ చేస్తే నేను స్పందిస్తానని' సమాధానం ఇచ్చారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పొత్తులపై రాష్ట్ర మంత్రి కేటీఆర్ స్పష్టత ఇచ్చారు. ఎంఐఎంతో పొత్తు లేదని తేల్చి చెప్పారు. గతంలో పాతబస్తీలో ఐదు స్థానాల్లో గెలిచామని, ఈసారి పది గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తమ విధానాలు బాగుండి, ఎంఐఎం మద్దతు ఇచ్చిందన్నారు. వాళ్లకు మేయర్ సీటు ఇవ్వడానికి తమకేమైనా పిచ్చా అని ప్రశ్నించారు. 100 స్థానాల్లో గెలిస్తే తాము మేయర్ అవుతాం కానీ.. వారికి ఎందుకిస్తామన్నారు. డిసెంబర్ నాలుగున టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మహిళ మేయర్‌గా కూర్చుంటుందని, తమకు వేరే ఆలోచన లేదని, ఎవరితో తమకు పొత్తు లేదన్నారు. ఈ ఆరేండ్ల కాలంలో హైదరాబాద్‌లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించే వారు గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి. నగరంలో పేకాట క్లబుల్లు లేవు.. గుడుంబా గబ్బు లేదు.. బాంబు పేలుళ్లు లేవు..

మత కల్లోలాలు లేవు.. అల్లర్లు లేవు.. కర్ఫ్యూ లేదు.. ఆకతాయిల ఆగడాలు లేవు.. పోకిరీల పోకడలు లేవు. ఇవి వాస్తవం ఇవన్నీ మీరు ఆలోచించాలి అని ప్రతిపక్షాలకు కేటీఆర్ సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటులో దేశంలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉంది. ప్రపంచంలో హైదరాబాద్ 16వ స్థానంలో ఉందన్నారు. దేశంలో 65 శాతం సీసీ కెమెరాలు హైదరాబాద్‌లో ఉన్నాయి. హైదరాబాద్‌లో 5 లక్షల సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటి సంఖ్యను 10 లక్షలకు పెంచుతామనితెలిపారు. ఈ సీసీ కెమెరాలన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తామన్నారు. తెలంగాణ ఏర్పడి 6 సంవత్సరాల అయిపోయింది. ఆరున్నరేండ్ల కింద ఒక రకమైన అనిశ్చితి వాతావరణం ఉండే. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని, మత విద్వేషాలు చెలరేగుతాయని అన్నారు. అంధకారం అయిపోతోంది అని నిందారోపణలు చేశారు. కొత్త పెట్టుబడిదారులు కాదు.. ఉన్నవారే పారిపోతారు అని అన్నారు. మా నాయకత్వం మీద, ప్రత్యేకంగా టీఆర్ఎస్ పార్టీ మీద నిందలు వేశారు. ఆరున్నరేండ్ల తర్వాత పరిస్థితి అంతా ప్రశాంతంగా ఉంది. అన్ని కోణాల్లో ప్రగతి పథంలో ఉన్నాం.. భారతదేశం మనవైపు చూస్తుందనడానికి కారణం కేసీఆర్ మాత్రమే. ఎక్కడా కూడా గిల్లి కజ్జాలు, పంచాయితీలకు తావు ఇవ్వలేదు. పక్కా ప్రణాళికతో నగరాభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. నగర ప్రజల ప్రాధాన్యాలు, ప్రాథమిక అవసరాలు గుర్తించి పని చేశామన్నారు. గత గ్రేటర్ ఎన్నికల్లో కంటే ఇప్పుడు మెరుగైన సీట్లు సాధిస్తాం. ఇందులో అనుమానం అక్కర్లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందన్నారు. మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని, గతంలో ఎండాకాలం వస్తే జలమండలి ఎదుట ధర్నాలు జరిగేవని, శివారు ప్రాంతాలకు నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. తాగునీటి కోసం యుద్ధాలు చేసే పరిస్థితి లేదని, మెట్రో నగరాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో హైదరాబాద్ ముందుందన్నారు. త్వరలో హైదరాబాద్‌లో రెండు చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే తొలి వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. హైదరాబాద్‌లో 3,200 స్వచ్ఛ ఆటోలు పనిచేస్తున్నాయని, గతంలో వారానికి 2 రోజులు పవర్ హాలిడేలు ఉండేవని గుర్తు చేశారు. ఇప్పుడు పరిశ్రమలకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామన్నారు. నిర్మాణ రంగం వ్యర్థాల కోసం ప్రత్యేక ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. పోకిరీలు, ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట పడిందని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా పదవీ బాధ్యతలు చేపట్టకముందు.. ఎన్నో విమర్శలు చేసినా... అసాధారణ పరిణతి చూపించారని కేటీఆర్ అన్నారు. జూన్ 2న 2014లో బాధ్యతలు తీసుకున్న తర్వాత కనీస అవసరాలు, మౌలిక వసతులు, ప్రాథమిక అవసరాల దృష్టిలో పెట్టుకుని పని చేశామన్నారు.

గ్రేటర్ ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తాం

కెసిఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌కు ప్రపంచఖ్యాతి
చిలుకానగర్‌లో ప్రచారం నిర్వహించిన మంత్రి సత్యవతి

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో మరోమారు గన విజయం సాధిస్తామని రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో హైదరాబాద్ ఎంతగానో పురోభివృద్ధి చెందిందని అన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్‌లో ప్రచారం చేపట్టారు. ముందుగా మంత్రి సత్యవతి రాథోడ్ ధర్మపురి కాలనీలోని సాయి బాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత ఎన్నికల్లోనూ చిలుకానగర్‌లో ప్రచారం నిర్వహించి ఇక్కడ అభ్యర్థి భారీ గెలుపుతో విజయం సాధించేలా కృషి చేశానని, ఈసారి కూడా చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో హైదరాబాద్ ప్రపంచ ప్రఖ్యాతిని సాధించిందని, ప్రపంచంలోని పెద్ద కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి హైదరాబాద్ వైపు చూసేలా అభివృద్ధి చేశారని, శాంతిభద్రతలు అద్భుతంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. యువ నాయకులు, టిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ గ్రేటర్ హైదరాబాద్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఈరోజు హైదరాబాద్ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చేశారని చెప్పారు. రైల్వేస్టేషన్లో చాయి అమ్ముకొని ప్రధానమంత్రిని అయ్యానని చెప్పుకుంటున్న నరేంద్రమోడీ నేడు అదే రైల్వే వ్యవస్థను దానితోపాటు ఎల్ఐసి వంటి మరో 23 పెద్ద ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడానికి విఫల ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ప్రభుత్వ సంస్థల వ్యతిరేక పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అదేవిధంగా ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కనీస ప్రజాదరణకు నోచుకోక చతికిల పడిందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ అధికారంలోకి రాకముందు హైదరాబాదులో మతకల్లోలాలు, నిత్యం కర్ఫ్యూ వుండేవని, గత ఏడేళ్ల కెసిఆర్ పాలనలో కర్ఫ్యూ, మతకల్లోలాలు లేని మతసామరస్య నగరంగా, శాంతిభద్రతలు అద్భుతంగా కొనసాగుతున్న నగరంగా మారిందని, దీనిని ప్రజలు గుర్తించి ఈ మతసామరస్యాన్ని, శాంతిభద్రతలను కొనసాగించేందుకు మరోసారి టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ముఖ్యంగా చిలక నగర్ డివిజన్లో పేదలు, ధనికులు, వేధావులు అందరూ కలిసి మెలిసి జీవిస్తున్నారని, గత ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీగా ఇక్కడ ప్రచారం చేసినప్పుడు భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గత ఐదేళ్లు అందుబాటులో ఉంటూ, చిల్కానగర్ అభివృద్ధి చేశామనారు. ఈసారి నేను మంత్రిగా ఉండడం, నా ఇల్లు ఇక్కడే ఉండటం వల్ల చిలకనగర్ మరింత అభివృద్ధి చేసేందుకు కట్టుబడి పని చేస్తానని హామీ ఇస్తున్నానన్నారు .హైదరాబాద్ అభివృద్ధి ఇంకా వేగంగా జరిగేందుకు ప్రోత్సహించేలా మరోసారి టిఆర్ఎన్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

భవనంపై నుంచి దూకి యువతి ఆత్మహత్య

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): నగరంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సికింద్రాబాద్ గోపాల్‌పురం పరిధిలోని తన కార్యాలయ భవనంపై నుంచి దూకి సుష్మిత (21) అనే యువతి ఆత్మహత్య చేసుకున్నారు. నగరంలోని నామాలగుండుకు చెందిన సుష్మిత టెక్‌మహీంద్ర సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. గురువారం ఉదయం విధులకు హాజరైన యువతి తన కార్యాలయం భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణమని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం యువతి మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.

సిద్దిపేట జిల్లాకు జాతీయ స్థాయి స్వచ్ఛ అవార్డు

సిద్దిపేట , నవంబర్ 19: జాతీయ స్థాయిలో అనేక అంశాల్లో తనదైన ప్రత్యేకత చాటుతూ అవార్డులు చేజిక్కించుకుంటున్న సిద్దిపేట జిల్లా మరో అవార్డును సొంతం చేసుకుంది. ప్రపంచ టాయిలెట్ దినోత్సవ వేడుకలో భాగంగా మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన పెంపొందించడం, ద్రవ, ఘన పదార్థాల నిర్వహణ శ్రమదానాలు, స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్‌లో కనబర్చిన ప్రదర్శన ఆధారంగా దేశవ్యాప్తంగా 20 జిల్లాలను ఎంపిక చేయగా.. సిద్దిపేట జిల్లా ఈ జాబితాలో చోటు దక్కించుకుంది.తెలంగాణ రాష్ట్రం నుంచి సిద్దిపేట జిల్లాతో పాటు పెద్దపల్లి జిల్లా అవార్డుకు ఎంపికైంది. కొవిడ్-19 నేపథ్యంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం గురువారం ఢిల్లీ నుంచి ఆన్‌లైన్ వేదికగా నిర్వహించారు. కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి, డీఆర్‌డీవో గోపాల్‌రావు, డీపీవో సురేశ్‌తో కలిసి సిద్దిపేట కలెక్టరేట్ నుంచి అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి, రాష్ట్ర మంత్రుల ఆధ్వర్యంలో ప్రధానోత్సవ వేడుక జరిగింది.

కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, రాష్ట్ర మంత్రులు జాతీయ స్థాయి స్వచ్ఛ అవార్డును సిద్దిపేట జిల్లా కలెక్టర్‌కు ఆన్‌లైన్ వేదికగా అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి కేంద్ర జలశక్తి మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలకు దేశవ్యాప్త గుర్తింపునివ్వడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు మార్గదర్శనం మేరకు జిల్లాలో స్వచ్ఛత అంశాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు.

ఎంతోకాలం ప్రజలను మభ్య పెట్టలేం: డిఎస్

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): నగరాన్ని అభివృద్ధి చేస్తామనే కమిట్‌మెంట్ ఇచ్చేవారికే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఓటు వేయాలని రాజ్యసభ ఎంపీ డి.శ్రీనివాస్ అన్నారు. గ్రేటర్ ఎన్నికలు జిమ్మిక్కుగా చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగాలన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల్లో తెరాస విశ్వసనీయత పెంచుకోవాలన్నారు. హైదరాబాద్‌లో రూ.68వేల కోట్లతో చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోందని డీఎస్ ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ÷÷-లఓల్గ÷వర్లు నిర్మించారని.. ఇప్పుడు వాటి నిర్వహణ కూడా సరిగా చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని.. ఆయన రాష్ట్రం కంటే కేంద్రం గురించే ఆలోచన చేస్తారని డీఎస్ ఎద్దేవా చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు నియోజకవర్గాలకు దుబ్బాక ఆనుకుని ఉంటుందని.. ఇటీవల జరిగిన ఉపఎన్నికలో అక్కడి ప్రజల నిర్ణయం చూశామన్నారు. తెరాస పనిచేస్తే ప్రజల్లో వ్యతిరేకత ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. తెరాస తనను మర్చిపోయిందని ఓ ప్రశ్నకు సమాధానంగా డీఎస్ వ్యాఖ్యానించారు.

కరోనా నిరారణ పరీక్షలపై హైకోర్టు ఆగ్రహం

టెస్టులు తక్కువగా చేయడంపై అసహనం
పరీక్షల సంఖ్యను లక్షకు పెంచాలని ఆదేశం

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): కరోనా నిర్ధారణ పరీక్షల విషయంలో కేసీఆర్ సర్కారు తీరుపై తెలంగాణ హైకోర్టు మరోమారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో కోవిడ్ టెస్టులు తక్కువగా జరుగుతున్నాయని, కోర్టులో కేసున్నప్పుడే పరీక్షలు పెంచి, తర్వాత తగ్గిస్తున్నట్లు కనిపిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కరోనా కేసుల అంశంలో దాఖలైన పిటిషన్‌పై నేడు హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రోజుకు 50వేల కోవిడ్ పరీక్షలు నిర్వహించాలని, సమీప భవిష్యత్తులో ఈ సంఖ్యను లక్ష వరకు పెంచాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రంలో కరోనా రెండో దశ ముప్పు పొంచి ఉందన్న న్యాయస్థానం.. భౌతికదూరం, మాస్కుల వంటి కరోనా మార్గదర్శకాలు సరిగా అమలు కావడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. కరోనా వ్యాప్తి నేపథ్యంలో నిబంధనలు తప్పనిసరిగా అమలు చేయాలని ఈ సందర్భంగా సర్కారును ఆదేశించింది. ఇక ఇందుకు స్పందించిన పీహెచ్ డైరెక్టర్ శ్రీనివాసరావు.. మార్గదర్శకాలు పాటించేలా హైకోర్టు ప్రజలకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలో కరోనా వైద్యం పేరిట జరుగుతున్న దోపిడీ గురించి అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది. అధిక బిల్లులు వసూలు చేసిన ప్రైవేట్ ఆస్పత్రులపై ఏ చర్యలు తీసుకున్నారో తెలపాలని ఆదేశించింది. జిల్లా ఆస్పత్రుల్లోనూ ఆర్‌టీపీసీఆర్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఐసీఎంఆర్ సూచించిన కరోనా పరీక్షలను రాష్ట్రంలో ప్రారంభించాలని ఆదేశించింది. అదే విధంగా కరోనాపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రణాళికలు ఎందుకు సమర్పించడం లేదని హైకోర్టు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేసింది. కరోనా నియంత్రణపై ప్రభుత్వానికి అసలు ప్రణాళిక లేదని భావించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి ఈనెల 24లోగా నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 26కి వాయిదా వేసింది.

గ్రేటర్ రెండో జాబితా విడుదల చేసిన టిఆర్ఎస్

టిక్కెట్ రాకున్నా నామినేషన్ వేసిన మేయర్ బార్య

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో పోటీ చేసే రెండో జాబితాను టీఆర్ఎస్ గురువారం విడుదల చేసింది. 20 మందితో రెండో జాబితాను ప్రకటించింది. 105 స్థానాలకు అభ్యర్థులను ప్రకటిస్తూ బుధవారం సాయంత్రం తొలి జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు 125 మంది టీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. అయితే ఈ జాబితాలో లేనివారు సైతం కొందరు నామినేషన్లు వేశారు. చర్లపల్లి నుంచి మేయర్ బొంతు రామ్మోమన్ భార్య నామినేషన్ వేయడం గమనార్హం. తనకు టిక్కెట్ వస్తుందన్న ఆశ ఉందని, ఈరోజు మంచిగా ఉండడంతో నామినేషన్ వేశానని అన్నారు.

మల్లాపూర్- దేవేందర్‌రెడ్డి
.బోలక్‌పూర్-బింగి నవీన్‌కుమార్
.షేక్‌పేట్-సత్యనారాయణ యాదవ్
శేరిలింగంపల్లి-నాగేంద్రయాదవ్
.బాలానగర్-ఆవుల రవీందర్‌రెడ్డి
కూకట్‌పల్లి-జూపల్లి సత్యనారాయణ
వివేకానందనగర్ కాలనీ-మాధవరం రోజా రంగారావు
వినాయకనగర్-పుష్పలత
అడ్డగుట్ట-ప్రసన్నలక్ష్మి
మెట్టుగూడ-సునీత
బౌద్ధనగర్-శైలజ
బేగంపేట్- మహేశ్వరి

సమాచార శకంలో భారత్ దూసుకెళ్తోంది : మోదీ



బెంగళూరు, నవంబర్ 19 సమాచార శకంలో భారతదేశం ముందుకు దూసుకెళ్తోందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం అన్నారు. బెంగళూరులో జరిగిన టెక్ సమ్మిట్-2020లో ప్రధాని ప్రారంభోపన్యాసం చేశారు. మూడు రోజుల జరిగే సమ్మిట్‌లో ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిసన్, స్విస్ కాన్ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ పామ్మెలిన్, ఇతర అంతర్జాతీయ ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్ పరిశ్రమను సరళీకృతం చేయడమే లక్ష్యంగా విధాన నిర్ణయాలు ఉన్నాయని మోడీ అన్నారు. సైబర్ దాడులు, వైరస్‌లకు వ్యతిరేకంగా సమర్థవంతంగా టీకాలు వేసే బలమైన సైబర్ సెక్యూరిటీ పరిష్కారాలను రూపొందించడానికి యువత కీలక పాత్ర పోషించాలని కూడా ఆయన కోరారు.కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ సమాచార రంగంలో కర్ణాటక ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. 1.3 బిలియన్ మంది ప్రజలు, 1.21 బిలియన్ మొబైల్ ఫోన్లు, 1.26 కోట్ల ఆధార్ కార్డులతో భారతదేశం అపారమైన డేటాను ఉత్పత్తి చేస్తుందని, ఈ డిజిటల్ ఎకోసిస్టమలన్నీ డేటాను ఉత్పత్తి చేస్తున్నాయి' అని తెలిపారు. డేటా ఎకానమిలో ప్రధాన పాత్ర పోషించాలని కేంద్రమంత్రి నగరంలోని ఐటీ సంఘానికి విజ్ఞప్తి చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని స్కాట్ మోరిస్ మాట్లాడుతూ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు పునాది సైబర్, ఎనేబుల్ టెక్నాలజీ అని, జూన్‌లో కుదుర్చుకున్న ఒప్పందం కింద భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు.

హైదరాబాద్ ముషీరాబాద్ డివిజన్‌లో కార్పోరేటర్ ముఠా పద్మ నామినేషన్ సందర్భంగా గణపతి ఆలయంలో పూజలు నిర్వహించిన కవిత, ఎమ్మెల్యే గోపాల్ తదితరులు

కెసిఆర్ నాయకత్వంలో నగరం బాగా అభివృద్ధి చెందింది

హైదరాబాద్‌లో ఓట్లు అడిగే హక్కు వారికి లేదు
కాంగ్రెస్, బిజెపిలపై మండిపడ్డ ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): గ్రేటర్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కు బిజెఇప, కాంగ్రెస్ పార్టీలకు లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ మార్గనిర్దేశనంలో హైదరాబాద్ అన్నిరంగాల్లో ముందుకు పోతోందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గాంధీనగర్‌లో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. 65 వేల కోట్లతో హైదరాబాద్ ను అభివృద్ధి చేశామని...కరోనా వచ్చిన, వరద వచ్చిన ప్రజలకు టిఆర్ఎస్ అందుబాటులో ఉండి అందరిని ఆదుకుందని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. పేదలకు, వరద బాధితులకు ప్రభుత్వం సహాయం చేస్తుంటే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారని... కాంగ్రెస్, బీజేపీ పేద ప్రజల నోటి కాడి ముద్దను లాక్కున్నాయని ఫైర్ అయ్యారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు కాంగ్రెస్, బీజేపికి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ పార్టీలు అని చెప్పుకునే పార్టీలు నగర ప్రజలను పట్టించుకోలేదని మండిపడ్డారు. టిఆర్ఎస్ జైత్రయాత్ర గాంధీ నగర్ డివిజన్ నుంచే ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా.. జీహెచ్ఎంసీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో వరద సాయాన్ని ఆపాలని రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కలికంగా ఆపాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ముషీరాబాద్‌లో టిఆర్ఎస్ అభ్యర్థి ముఠా పద్మ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మద్దతుఆ ప్రచారం చేపట్టారు. ఇదిలావుంటే గ్రేటర్ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ఖరారు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులతో కలిసి వెళ్లి టీఆర్ఎస్ బంజారాహిల్స్ అభ్యర్థి గద్వాల్ విజయలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. వెంకటేశ్వర కాలనీ అభ్యర్థి మన్నే కవితా గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్, విప్లవ్ కుమార్,ఎమ్మెల్యే దానం నాగేందర్ లతో కలిసి వెళ్ళి నామినేషన్ వేసేందుకు ర్యాలీగా తరలి వెళ్లారు. అలాగే జూబ్లిహిల్స్ కార్పొరేటర్ అభ్యర్థి కాజా సూర్యనారాయణ , ఇంచార్జి చంద్రశేఖర్ రెడ్డి, దానం నాగేందర్ తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఆయా ప్రాంతాల్లో టిఆర్ఎస్ నేతలు భారీగా హాజారయ్యారు.

పెరుగుతున్న కేసులతో ఢిల్లీ సర్కార్ దిద్దుబాటు

మాస్కు లేకుంటే 2వేల జరిమాన
కఠిన నిర్ణయాన్ని ప్రకటించిన సిఎం కేజ్రీవాల్

న్యూఢిల్లీ,నవంబర్19(ఆర్ఎన్ఎ): దేశ రాజధాని ఢిల్లీలో కరోనా వైరస్ కేసులు అధిక సంఖ్యలో పెరుగుతున్న నేపథ్యంలో ఆమ్ ఆద్మీ సర్కార్ కఠిన నిర్ణయం తీసుకున్నది. ఢిల్లీలో బహిరంగ ప్రదేశాల్లో మాస్క్‌లు ధరించని వారిపై రూ.2 వేలు జరిమానా విధించనున

ఎన్నికల సంఘం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవచ్చా..?

నేటినిజం
శుక్రవారం 20-11-2020

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా దురదృష్టకరమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్నికల సంఘం, ప్రభుత్వం మధ్య నెలకొన్న స్పర్థలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడం లేదు. ఇవి తారాస్థాయికి చేరుకుని కోర్టుల మెట్లు కూడా ఎక్కాయి. గవర్నర్ వద్దకు కూడా పంచాయితీలు చేరాయి. పరస్పర ఫిర్యాదుల పర్వం కొనసాగుతోంది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలన్న పట్టుదలతో ఉన్నారు. అది మంచిదే అయినా ప్రభుత్వం సమ్మతితోనే ఎన్నికల నిర్వహణ అన్నది సాగాలి. అలా కాకుండా సొంతంగా ఆయన ఎన్నికలు నిర్వహించాలనుకోవడం కుదరదు. ఒకవేళ ఎన్నికలను నిర్వహించాలనుకుంటే కేవలం ఇసి నిర్ణయం సరిపోతుందా అన్న చర్చ కూడా జరగాలి. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న సమ్మతిని ముందే ఆయన ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సి ఉంది. కానీ అలాజరగలేదు. అంతేగాకుండా నేలవిడిచి సాము చేసినట్లుగా స్వతంత్రంగా వ్యవహరించడం అన్నది ఇక్కడ కనిపిస్తోంది. అందుకు అధికార వైకాపా నేతలు నిమ్మగడ్డ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆయన రాజ్యాంగ వ్యవస్థకు అధిపతి.. కనుక లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. అయితే ప్రభుత్వం అభిప్రాయం తీసుకుని సమన్వయంతో వెళ్లాల్సిన బాధ్యత నిమ్మగడ్డపై ఉంది. వివిద రాజకీయ పార్టీల సమావేశ పెట్టడానికి ముందు ఆయన ప్రభుత్వ అభిప్రాయం తీసుకున్న దాఖలాలు కనబడలేదు. ఎన్నికలు నిర్వహించాలంటే ప్రభుత్వాన్ని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ముందే చెప్పింది. గతంలో ప్రభుత్వం ఎన్నికలు పెట్టాలని నిర్ణయించుకున్నప్పుడు ఏకపక్షంగా తిరస్కరించారు. సమజంగానే ఇప్పుడు ఆయన ప్రతిపాదనను ప్రబుత్వం ఆమోదించడానికి సిద్ధంగా లేదు. ఇక్కడ జరిగేవి స్థానిక ఎన్నికలు కావడం...దానికి ప్రభుత్వ సహకారం అవసరం అన్న రీతిలో ఆలోఇంచి ఉంటే ఇంత రగడ జరిగేది కాదు. అందుకే నిమ్మగడ్డ తీరు చూస్తుంటే ఆయనను తెలుగుదేశం పార్టీ వెనకుండి నడిపిస్తుందని వైకాపా ఆరోపిస్తున్నది. గతంలో హఠాత్తుగా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఎన్నికల వాయిదా వేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వాన్ని సంప్రదించకుండా ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతున్నారు. ఇది దురదృష్టకర పరిణామం కాక మరోటి కాదు. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాల్సిందే. ఇది చంద్రబాబు హయాంలోనే పూర్తి కావాల్సి ఉంది. ఎన్నికలు సజావుగా నిర్వహించాలనుకుంటే రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం తీసుకున్న అనంతరం, కలెక్టర్ల అభిప్రాయాలు కూడా తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ తను స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం సరికాదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ప్రజాస్వామ్యంలో ఎలక్షన్ కమిషన్ ఈ విధంగా వ్యవహరిం చడం వల్లే ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి ఏర్పడింది. ఎన్నికలు జరగాల్సిన అవసరం ఉంటే ప్రభుత్వం కూడా బాధ్యత వహించి ఎన్నికల నిర్వహణకు సహకరించాల్సింది. 2021 ఫిబ్రవరిలో స్థానిక ఎన్నిక నిర్వహించ నున్నట్టు కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ ప్రకటన చేయడం, అది సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం తోసిపుచ్చడం మరోసారి వివాదాస్పద పరిస్థితికి దారి తీసింది.

ఈ క్రమంలో ఎస్ఇసికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీలం సహానీకి మధ్యన ఉత్తర ప్రత్యుత్తరాలు మాత్రమే గాక గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను కలసి ఫిర్యాదు చేయడం కోర్టుకు వెళ్లవచ్చనే సంకేతాలు ఇవ్వడం పరిస్థితిని పూర్తిగా మొదటికి వచ్చాయి. ఇందుకు తగినట్టే మంత్రి కొడాలి నాని ఒకటికి రెండు సార్లు చేసిన తీవ్ర వ్యాఖ్యలు, మరికొంతమంది మంత్రులు చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్ రెడ్డి వంటివారు చేసిన విమర్శలు ఈ విషయంలో సఖ్యతకు అవకాశం లేదని స్పష్టం చేశాయి. ఈ క్రమంలో కొడాలి నాని ఒక అడుగు ముందుకు వేసి విపరీత వ్యాఖ్యలు చేయడం, దానిపై కమిషనర్ గవర్నర్‌కు ఫిర్యాదు చేయడం వంటి అంశాలు వాతావరణాన్ని కలుషితం చేసేవిగా ఉన్నాయి. వ్యవస్థల మధ్య వివాదాలు భిన్నాభిప్రాయాలు రావడం అసాధారణం కాదు. కానీ అవి ఎడతెగని విధంగా కొనసాగడం మాత్రం ఎపిలోనే అరుదుగా చూస్తున్నాం. నిమ్మగడ్డను తొలగించింది మొదలు మళ్లీ సీటుపై కూర్చుండబెట్టే వరకు అంతా వివాదాలే. ఇందుకు కారకులెవరనే దానిపై ఎవరి అభిప్రాయం వారికి వుండొచ్చు. కానీ ఎన్నికల నిర్వహణలో కమిషనర్ నిమ్మగడ్డ సంయమనం పాటించకపోవడం సరికాదు. అలాగే ఆయన టిడిపి కనుసన్నల్లో నడుస్తున్నారన్న దానికి అనుగుణంగా కమిషనర్ చర్యలు ఉంటు న్నాయి. నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను గత ప్రభుత్వం నియమించడం కూడా కారణం కావచ్చు. అయితే దానిపైనా వైకాపా ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదు. కాని గత మార్చిలో ప్రకటించిన ఎన్నికలను కరోనా కారణంగా చూపి ప్రభుత్వంతో సంప్రదించకుండా కనీసం తెలియజేయకుండా వాయిదా వేయడంతో ఆయన వివాదానికి అంకురార్పణ చేశారు. ఎన్నిక నిర్వహణ ఎస్ఇసి ఆధ్వర్యంలో జరగడం నిజమే అయినా రాష్ట్ర ప్రభుత్వ సహకారం యంత్రాంగం తప్పనిసరి అన్న ధోరణి కమిషనర్‌లో కానరావడం లేదు. కనీసం ముఖ్యమంత్రికి తెలియకుండా ఎన్నికలను వాయిదా వేయడం సహజంగానే ఆగ్రహం తెప్పించిందనడంలో సందేహం లేదు. తర్వాత సుప్రీంకోర్టు కూడా ఎన్నికల వాయిదాను సమర్థిస్తూనే ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడాన్ని తప్పు పట్టింది. ఈసారి రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి అడుగులు వేయాలి అని ఆదేశించింది. అయితే హైకోర్టు ఆదేశించిన మీదట సుప్రీం హెచ్చరించిన మీదట ప్రభుత్వం నిమ్మగడ్డను పునరుద్ధరించిన తర్వాత కూడా వివాదాలు కొనసాగడమే అవాంఛనీయం కాదు. దీనికి కమిషనర్‌గా నిమ్మగడ్డతన పాలనానుభవంతో సాగివుంటే వివాదాలు వచ్చేవి కావు. తదుపరి ఎన్నిక నిర్వహణపై ప్రభుత్వాన్ని సంప్రదించి అడుగేయవసిందిగా సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినా నిమ్మగడ్డ అందుకు సిద్ధంగా లేకపోవడం కూడా స్వీయ తప్పిదంగానే చూడాలి. ఇప్పటికైనా సమస్య పెద్ద కాకుండా సమన్వయంతో ముందుకు సాగితే మంచిది.

గ్రేటర్ ఎన్నికలపై మంత్రి సమీక్ష

మళ్లీ టిఆర్ఎస్‌నే గెలిపించాలని వినతి

వనపర్తి,నవంబర్19(ఆర్ఎన్ఎ): జీఎచ్ఎంసీ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు టీఆర్ఎస్‌కేనని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరద సాయంపై బీజేపీ ఫిర్యాదులతో పేదల నోటికాడ బుక్క లాగేసారని మండిపడ్డారు. ప్రతిపక్షాలకు ప్రజలు, బాధితుల పట్ల బాధ్యత లేదన్నారు. రూ.పదివేల వరదసాయం అడ్డుకోవడం అవివేకమని మండిపడ్డారు. ఆరేండ్లలో హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. అంతర్జాతీయ సంస్థలు, కంపెనీలు హైదరాబాద్ కు క్యూ కట్టాయి. 60 ఏండ్లు జాతీయ పార్టీల ఏలుబడిలో అక్రమ లే అవుట్లు, కబ్జాలతో హైదరాబాద్ ఆగమైందని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగింపునకు నగర ప్రజల ఆశీస్సులు కోరదామన్నారు. పట్నంలో గడపగడపకూ టీఆర్ఎస్ పాలనా విజయాలు చేర్చి .. ప్రజల మద్దతు కోరాలని టీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

మరో ఏడాది జైలు శిక్షను తప్పించుకున్న శశికళ

పదికోట్ల డిపాజిట్‌తో తప్పిన జైలు

బెంగుళూరు,నవంబర్19(ఆర్ఎన్ఎ): అక్రమాస్తుల కేసులో జైలు జీవితం అనుభవిస్తున్న తమిళనాడు దివంగత సీఎం జే జయలలిత స్నేహితురాలు వీకే శశికళ .. బుధవారం రోజున సుమారు పది కోట్ల జరిమానా చెల్లించారు. మరో ఏడాది జైలు అనుభవించకుండే ఉండేందుకే ఆమె ఈ జరిమాన చెల్లించాల్సి వచ్చింది. అయితే ఆమె త్వరలోనే జైలు నుంచి రిలీజయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆమె తరపున న్యాయవాది వెల్లడించారు. బెంగుళూరులోని ఓ కోర్టులో ఆ జరిమానాను డిపాజిట్ చేసినట్లు న్యాయవాది రాజా సెంతూర్ పాండియన్ తెలిపారు. కోర్టు అధికారులు శశికళ చెల్లించిన జరిమానాకు సంబందించి.. జైలు అధికారులకు తెలియజేయనున్నారు. వచ్చే ఏడాది జనవరి 27వ తేదీ లోగానే శశికళను రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. దీనిపై తమిళనాడు సీఎం కే పళనిస్వామి స్పందించారు. శశికళను కానీ, ఆమె కుటుంబసభ్యులను కానీ, అన్నాడీఎంకే పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ చేర్చేది లేదని ఆయన అన్నారు. శశికళపై పార్టీ అభిప్రాయంలో ఎటువంటి మార్పు ఉండదని సీఎం పళనిస్వామి చెప్పారు. శశికళ బంధువులు ఇద్దరు కూడా ఆమెతో పాటు జైలు శిక్ష అనుభవిస్తున్నారు. వీరంతా పారప్పన్న అగ్రహారం సెంట్రల్ జైలులో శిక్షను అనుభవిస్తున్నారు. అయితే శశి బంధువుల్ల ÷న్ కూడా చెల్లించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

సిపిఐ ఛలో కలెక్టరేట్ భగ్నం

సన్నాలకు మద్దతు చెల్లించాలన్న చాడ

సిద్దిపేట,నవంబర్19(ఆర్ఎన్ఎ): దేశం వ్యాప్తంగా రైతు బ్రతుకు చితికిపోతుందని.. రైతులకు ఆత్మహత్యలే శరణ్యంగా మారాయన్నారు. రైతులు వేసిన పంటకు మద్దతు ధర లేక అప్పుల పాలు అవుతున్నారని తెలిపారు. కేంద్రం రైతుల నడ్డి విరిచే విధంగా చట్టాలు తెస్తోందని విమర్శించారు. కార్పోరేట్ చేతుల్లోకి రైతులు వెళుతున్నారన్నారు. కేంద్రం ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసి, బ్లాక్ మార్కెట్‌లను ప్రోత్సహిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో కేసీఆర్ నియంత్రిత సాగుతో రైతుల్ని మోసం చేశాడని చాడ వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్నాలు పండించిన రైతులకు దిక్కుల లేకుండా పోయిందన్నారు. మద్దతు ధరల కోసం రోడ్డెక్కినా పట్టించుకోవడం లేదన్నారు. వారికి మద్దు ధరలు ఇస్తారా లేదా చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లును రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం పరిధాన్యానికి వెంటనే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అధ్వర్యంలో ఛలో కలెక్టరేట్ నిర్వహించారు. వెంటనే అక్కడకు చేరుకుని పోలీసులు ఆందోళన చేస్తున్న సీపీఐ నాయకులను అరెస్ట్ చేశారు. ఆందోళనలో చాడ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

క్యాబినెట్ విస్తరణపై త్వరలో నిర్ణయం : సీఎం యడ్యూరప్ప

బెంగళూర్, నవంబర్ 19: క్యాబినెట్ విస్తరణపై 2-3 రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్ప తెలిపారు. గురువారం రాష్ట్ర రాజధాని బెంగళూరులో మీడియాతో ఆయన మాట్లాడారు. 'క్యాబినెట్ విస్తరణపై ఇప్పటికే పార్టీ అధిష్ఠానం, కార్యకర్తలతో చర్చించా. వారు నిర్ణయం తీసుకునేందుకు మరో రెండుమూడు రోజుల సమయం పడుతుంది.

నాయకులు, పార్టీ శ్రేణులు ఏ నిర్ణయం తీసుకున్నా తాను కట్టుబడి ఉంటా' అని సీఎం యెడియూరప్ప పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీలో ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కలిశారు. క్యాబినెట్ విస్తరణ, రాష్ట్ర అభివృద్ధితో సహా పలు అంశాలను ఆయనతో చర్చించినట్లు సీఎం యెడియూరప్ప పేర్కొన్నారు.

బిజెపి విధానాలు దేశానికి చేడు చేస్తే నిలదీయాల్సిందే

ముందు ఇంటగెలిచి రచ్చ గెలవాలి

తెలంగాణ సమస్యలపై ముందు దృష్టి సారించాలి

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): గత పార్లమెంట్ ఎన్నికల ముందు జాతీయ రాజకీయాల గురించి సిఎం కెసిఆర్ చర్చ చేశారు. వివిద రాష్ట్రాల నేతలతో మాట్లాడారు. బిజెపి, కాంగ్రెస్‌లకు వ్యతిరేకరంగా ప్రత్యామ్నాయం సృష్టిస్తామని అన్నారు. అప్పట్లో హడావిడి చేసినా..మళ్లీ బిజెపి అధికారంలోకి రావడంతో ఆయన తన ప్రయత్నం విరమించుకున్నారు. నిజానికి సిఎం కెసిఆర్ జాతీయ రాజకీయాలపై స్పష్టత ఉంటే దానిని కొనసాగించేవారు. కానీ తాజాగా ఇప్పుడు దుబ్బాకలో ఓటమి తరవాత, గ్రేటర్ ఎన్నికల సమయంలో మాత్రమే మళ్లీ ప్రత్యామ్నాయ రాజకీయాలపై మాట్లాడుతున్నారు. ఓ రకంగా బిజెపితో లోపాయకారి ఒప్పంద సాగిస్తున్నారని గతంలో అనేక ఆరోపణలు వచ్చాయి. ఇకపోతే వివిధ అంశాలను వ్యతిరేకించాల్సి వచ్చినప్పుడు నిర్మొహమాటంగా ఎదిరించాలి. దానికి ఎజెండా అవసరం లేదు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై త్వరలోనే దేశవ్యాప్త నిరసనకు టీఆర్ఎస్ సిద్ధమైందని కెసిఆర్ ప్రకటించారు. డిసెంబర్ రెండోవారంలో జాతీయస్థాయిలోని ప్రతిపక్ష పార్టీలన్నింటితో కలిసి హైదరాబాద్ కేంద్రంగా ఒక సదస్సు నిర్వహించబోతున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టనున్నట్టు వెల్లడించారు. అయితే ఇవన్నీ ఇప్పుడే గుర్తించారా లేక గతంలోనే గుర్తించారా అన్నది కెసిఆర్ చెప్పాలి. గత ఎన్నికల ముందే ఆయన ఈ సమస్యలను ప్రస్తావించారు. ఎందుకు దీనిపై ముందుకు సాగలేదన్నది ముఖ్యం. రాజకీయ ప్రత్యామ్నాయం అవసరం అనుకుని ఉంటే దానిని కొనసాగించాల్సి ఉండేది. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించి ఆరున్నరేండ్లు గడిచినా దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీలేదని, పైగా దేశం ఇప్పుడు తిరోగమనంలో నడుస్తున్నదని కెసిఆర్ ప్రధానంగా ఆరోపణలు చేస్తున్నారు. మోదీ ప్రధాని అయ్యాక 23 ప్రభుత్వరంగ సంస్థలను అమ్మకానికి పెట్టారని, అద్భుత లాభాలను తెచ్చిపెట్టిన వీటిని విదేశీ కంపెనీలకు తెగనమ్ముతున్నారని విమర్శించారు. మోదీ ప్రధాని కావడంవల్ల దేశ ప్రజలకు ఒరిగిందేమీలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక వైఖరిని ఇక ఉపేక్షించేది లేదని, అవసరమైతే కార్మికుల పక్షాన, దేశ ప్రజలు, రైతాంగంపక్షాన యుద్ధంచేస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిష్క్రియా పరత్వ విధానాలపై జాతీయస్థాయిలోని వివిధ పార్టీలతో మాట్లాడుతున్నామని, బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజీవ్రాల్, కేరళ సీఎం పినరయి విజయన్, డీఎంకే నేత స్టాలిన్, యూపీ మాజీ సీఎం అఖిలేశ్‌యాదవ్, ఒడిశా అధికారపార్టీ బీజూ జనతాదళ్‌నేత పినాకిని శర్మ, ఎన్సీపీ అధినేత శరద్‌పవార్, అకాళీదళ్‌నేత సుఖ్బీర్‌సింగ్ బాదల్, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామితో ఇప్పటికే మాట్లాడామన్నారు. నిజానికి గతంలోనే సిఎం కెసిఆర్ సీరియస్‌గా యత్నించారు. మధ్యలో ఆయనే దీనిపై సైలెంట్ అయ్యారు. ఒకవేళ కేంద్ర విధానాలు దేశానికి హానికరంగా ఉంటే పోరాడాల్సిందే. అయితే అదే సమయంలో తెలంగాణ సమస్యలపై ముందు చర్చించాలి. ప్రజలు ఎదుర్కొటున్న అనేకానేక సమస్యల పైనా చర్చ చేయాలి. విపక్షాల ఆరోపణలను తేలికగా కొట్టి పారేయరాదు. కాంగ్రెస్ నిష్క్రియాపరత్వ రాజకీయాల నేపథ్యంలో నరేంద్రమోదీ ప్రభుత్వం, బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలను తిప్పికొట్టాల్సిన బాధ్యత ఇతర పక్షాలపై పడిందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో పెట్టుబడులు ఉపసంహరించుకోవడం ద్వారా ఆ సంస్థలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల చేతుల్లో పెడుతున్నదంటున్నారు. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు సంఘీభావంగా ఉండి, పెట్టుబడుల ఉపసంహరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యుద్ధం చేస్తామన్నారు. తెలంగాణలో సమస్యలపై ముందు యుద్ధం చేసి వాటిని ఎదుర్కోవడం ద్వారా కెసిఆర్ కేంద్రానికి సందేశం ఇవ్వాలి. ఇక్కడ చేయగలి గామన్న సందేశం ప్రజలకు చెప్పాలి. ఇంటగెల్చి రచ్చగెలవాలి. దేశ రాజకీయాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చాక ఒక కొత్త ట్రెండ్ తెచ్చింది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పి ప్రజలను గోల్‌మాల్‌చేసే రాజకీయాలకు బీజేపీ కేరాఫ్‌గా మారింది. తాము ఏమీ చేయకున్నా ఏదో చేసినట్టు సోషల్ మీడియాలో యాంటీసోషల్ ప్రచారం చేసుకోవడం బీజేపీకే చెల్లిందని కెసిఆర్ ఆరోపిస్తున్నారు. ఇవన్నీ ఎండగట్టడానికి సిద్ధం కావాలి. ఇలాంటి విషయాల్లో ప్రజలను చైతన్యం చేయాలి. అప్పుడే ప్రజలు కూడా నమ్ముతారు.

పత్తిరైతులకు పక్కలో బల్లెంలా దళారులు

సిసిఐ కొనుగోళ్లు కూడా అంతంత మాత్రమే

ఆశలు పెట్టిన తెల్లబంగారంతో నష్టపోతున్న రైతులు

ఆదిలాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): జిల్లాలో పత్తి రైతాంగానికి దళారుల బెడద తప్పడం లేదు. సీసీఐ కొనుగోళ్లు ప్రారంభించినప్పటికీ మద్దతు ధర మొదలుకొని నాణ్యతా ప్రమాణాల వరకు కచ్చితమైన నిబంధనలు అమలు చేస్తుండడంతో మారుమూల గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పింజ పొడవు, తేమ శాతం విషయంలో కొద్దిగా తేడా ఉన్నా తిరస్కరిస్తుండడంతో రైతులు తమ పంటను దళారులకు అమ్ముకుంటున్నారు. ఫలితంగా మద్దతు ధర విషయంలో ఒక్కో క్వింటాపై రూ.1000 నుంచి రూ. 1200 నష్టపోతున్నారు. సీసీఐ తేమ శాతం 8నుంచి 12 శాతం లోపు ఉంటేనే రైతుల పట్టాదారు పుస్తకాల ఆధారంగా సంబంధిత మండల వ్యవసాయ అధికారులు ఇచ్చే ధ్రువీకరణతో మాత్రమే రూ.5,775 ధర చెల్లిస్తున్నారు. అయితే జిల్లాలో ఎక్కువ శాతం కౌలు రైతులే ఉండగా ఇలాంటి వారి నుంచి పత్తి కొనుగోలు చేయాలంటే భూమి యాజమాన్య హక్కులు కావాలని అడుగుతుండడంతో కౌలు రైతులు దిక్కు తోచని స్థితిలో ప్రైవేటు వ్యాపారులు అడిగిన ధరలకు పత్తిని అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్ పత్తికి రూ.4,600 నుంచి రూ.5000 వరకు మాత్రమే ధర చెల్లిస్తున్నారు.

సీసీఐ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలు పత్తికి రూ.5,825 మద్దతు ధర ఇవ్వాలి. కానీ దారం పొడవు తక్కువగా వస్తుందన్న నెపంతో మద్దదు ధరలో రూ.50 కోత విధించి క్వింటాల్‌కు రూ.5,775 చొప్పున కొనుగోలు చేస్తున్నారని రైతులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ధరల విషయంలో సీసీఐ ఒకే విధానాన్ని అనుసరిస్తున్నామని చెబుతున్నా పాయింట్ పాయింట్‌కు మధ్య మద్దతు ధరల తేడాలు ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక ప్రైవేటు వ్యాపారులు చెల్లిస్తున్న ధర మరీ దారుణంగా ఉందంటున్నారు. దాంతో రైతుల పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. ఆరంభంలో ఆశలు రేకెత్తించిన తెల్ల బంగారం వరుస వర్షాల దెబ్బకు రైతాంగం పుట్టి ముంచింది. పత్తి ప్రధాన పంటగా సాగు చేస్తున్న జిల్లా రైతాంగానికి ప్రస్తుతం వస్తున్న దిగుబడి, మార్కెట్లో లభిస్తున్న మద్దతు ధర గుండె గుబేలుమనిసిస్తోంది. వర్షాలకు నాణ్యత దెబ్బతింది, ఫలితంగా మొదటి విడతపై రైతాంగం ఆశలు వదులుకున్నా రెండో విడత సేకరణలోనైనా ఆశించిన దిగుబడి వస్తుందని ఎదురుచూశారు. కానీ గులాబి పురుగు రూపంలో వారి ఆశలు అడుగంటాయి. దాంతో ఈ ఏడాది పత్తి రైతాంగానికి దిగుబడుల రూపంలో మొదటి పిడుగు పడగా ప్రస్తుతం మద్దతు ధర నిరాశ పరిచింది. గత ఏడాది ఒక్కో ఎకరాకు 6నుంచి 10 క్వింటాళ్ల దిగుబడి రాగా ఈ ఏడాది 2-3 క్వింటాళ్లకు తగ్గిపోయింది. మొదటి కాపు బాగానే వచ్చినప్పటికీ వర్షాల వల్ల దెబ్బతినగా నవంబరు, డిసెంబరు మాసాల్లో వచ్చే రెండో విడతలోనే అధిక దిగుబడులు రావాల్సి ఉంది. అయితే ఈసారి అక్టోబరు చివరి వారం నుంచే చలి పెరిగి మంచు కురుస్తుండడంతో గులాబి రంగు పురుగు బెడద పెరిగిపోయిందని, దిగుబడి వచ్చినా నాణ్యతపై ప్రభావం కనిపిస్తోందని రైతులు చెబుతున్నారు. దాంతో సీసీఐ ఇలాంటి పత్తిని కొనుగోలు చేసేందుకు నానా కొర్రీలు పెడుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

26న సార్వత్రిక సమ్మెకు సిద్ధం అవుతున్న కార్మికులు

వలస కార్మికుల సమస్యలపైన చర్చించాలని పట్టు

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్మిక చట్టాల కోడ్‌లను రద్దు చేయాలని, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యంచేసే చట్టాలను రద్దుచేయాలని కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెకు సర్వత్రా మద్దతు వస్తోంది. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను ఈ సమ్మెద్వారా తిప్పికొట్టాలని కోరుతున్నారు. కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు అశేష ప్రజానీకం అనేక సమస్యలతో కరోనాతో తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారన్నారు. కరోనా నేపథ్యంలో ప్రజలకు సహాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.7,500లు ఇవ్వాలని, 10కిలోల సన్నబియ్యం ఇవ్వాలని సంఘటితరంగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగులపై వీరి వేధింపులు మానుకోవాలని కోరారు. జీరో ఎకౌంట్‌లో ప్రతి కుటుంబానికి రూ.15లక్షలు ఇస్తానని చెప్పిన ప్రధాని ఇచ్చిన మాటను గాలికొదిలారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 26తేదీన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని రాజకీయాలకతీతంగా ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోదీ ప్రభుత్వం లాక్‌డౌన్ కారణంగా పనులు పోగొట్టుకుని తమ స్వస్థలాకు తిరిగి వెళుతున్న లక్షలాది మంది వలస కార్మికులు అవస్థలు ఎదుర్కొన్నారు. వలస కార్మికులకంటూ ఒక చట్టం ఉందనీ, అది 1979లో వచ్చిందని, దాని ప్రకారం వారికి ముఖ్యమైన హక్కులు ఉన్నాయనీ... వాటి సాధన కోసం కార్మిక సంఘాలు కదలలేదు. ఇంతకు ముందు వలస కార్మికులకు ఉన్న చట్టం ప్రకారం వలస కార్మికుల కుటుంబానికి నివాస సౌకర్యం కల్పించాలి. తనకు, తనతో ఉన్న కుటుంబం మొత్తానికి ఆసుపత్రి ఖర్చులు, మందుల ఖర్చులు భరించాలి. కోడ్‌లో వలస కార్మికులకు ఉన్న ముఖ్యమైన హక్కులన్నిటినీ మోదీ ప్రభుత్వం ఎత్తేసింది. ఇతర కార్మికులకు ఇస్తున్న ఇపిఎఫ్, ఇఎస్ఐ లేదా ఇతర చట్టాల కింద ఉన్న బెనిఫిట్లను మాత్రమే వలస కార్మికులకు ఇవ్వాలని ఉంది. రానూ పోనూ ఖర్చులు భరించాలని ఉంది. కానీ సమాన పనికి సమాన వేతనం, నివాస సౌకర్యం, ఆసుపత్రి సౌకర్యాలను ఎత్తివేశారు. వలస కార్మికుల దుస్థితి చూసి వారిని సంఘటితపర్చాలని కార్మిక సంఘాలు ప్రయత్నిస్తున్న సమయంలోనే వలస కార్మికుల హక్కులు గాలికి ఎగిరిపోయాయి. కోడ్‌లో ఉన్న మిగిలిన కొద్దిపాటి హక్కులు కూడా అమలు కాని విధంగా కోడ్ అమలుకు అవసరమైన వలస కార్మికుల కనీస సంఖ్యను మోడీ ప్రభుత్వం 5 నుండి పదికి పెంచింది. కాంట్రాక్టు కార్మికులు, వలస కార్మికులను సంఘటితం చేయకుండా కార్మికోద్యమం ముందుకు పోలేదు. కార్మికులను ఐక్యం చేయలేదు. కాంట్రాక్టు కార్మికులు, వలస కార్మికులకు కడగండ్లు పెంచిన కోడ్లపై నవంబర్ 26 సమ్మె సందర్భంగా వారిలో తీవ్రంగా ప్రచారం చేయాలని,. వారందరినీ సమ్మెకు సమీకరించాలన్న ప్రయత్నాలు చేస్తున్నారు.

ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ కోసం భిక్షాటన

జర్మనీ నుంచి రప్పించాలంటూ వినతి

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 19 (నేటినిజం ప్రతినిధి)::రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ టీఆర్ఎస్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కష్ట సమయంలో అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. కరోనా కాలంలోనూ కంటికి కనిపించడంలేదని మండిపడుతున్నారు. నియోజకవర్గంలో రై

అభివృద్ధి నినాదమే మా ఎజెండా

అదే టిఆర్ఎస్‌ను మరోమారు గెలిపిస్తుంది
పేదలకు సాయం అందకుండా చేసిన కాంగ్రెస్, బిజెపిలు వారికి ఓట్లతో బుద్ధి చెప్పాలి: ఎమ్మెల్యే మాధవరం పిలుపు

మేడ్చల్ మల్కాజిగిరి, నవంబర్19 (ఆర్ఎన్ఎ): అభివృద్ధి నినాదమే మా ఆయుధమని, కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గ్రేటర్‌లో మరోమారు టిఆర్ఎస్ జెండా ఎగురేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి ఎంతగా రంకెలు వేసినా టిఆర్ఎస్ విజయాన్ని ఆపలేదన్నారు. వరదసాయాన్ని నిలిపివేసిన ఘనులు బిజెపి, కాంగ్రెస్ నేతలని మండిపడ్డారు.

ఉమ్మడి రాష్ట్రంలో, ఆరు దశాబ్దాల వలస పాలకు హయాంలో ఎన్నడు జరగని అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే సాధ్యమైందన్నారు. మతం పేరుతో, కులం పేరుతో రాజకీయాలు చేస్తున్న వారికి, ఐదేండ్లకు ఒకసారి ఎన్నికల సమయంలో మాత్రమే ఇండ్ల ముందుకు వచ్చే వారికి ఓటేస్తారో నిరంతరం ప్రజల మధ్య ఉండే, ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతున్న టీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తారో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు.

మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ పీఆర్‌నగర్‌కు చెందిన సమాజ్‌వాది పార్టీ నాయకుడు వంశీ, 100 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో టీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం మాట్లాడుతూ.. టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు టీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. గడిచిన ఐదేండ్ల కాలంలో మూసాపేట్ డివిజన్‌లో 55 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. గతంలో ఆదరణకు నోచుకోని మూసాపేట్ డివిజన్‌ను టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాల శాఖ మంత్రి కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. వరద సాయం అందిస్తుంటే ఓర్వలేని తనంతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వరద సాయం నిలిపిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తమ ఓట్లతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్పొరేటర్ అభ్యర్థి తూము శ్రావణ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సీహెచ్. సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుడు సత్యం, ఎస్టీసెల్ నాయకుడు రమేష్ నాయక్, అజయ్ సింగ్, మోహన్, విఠల్, పరిమళ, ప్రసాద్, జహంగీర్, అశోక్, శంకర్, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన వారు టిఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బోగస్ లేఖ సృష్టించిందే సిఎం కెసిఆరే

లేఖపై దర్యాప్తు చేసి నిజాలు తేల్చాలి
లేకుంటే రేపు భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేయాలి
గ్రేటర్‌లో బిజెపి గెలిస్తే వరద బాదితులకు 25 వేలు ఇస్తాం
మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): ఎన్నికల సంఘానికి తాను లేఖ రాసానని అంటున్న కెసిఆర్ చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు సవాల్ చేశారు. తాను శుక్రవారం మధ్యాహ్నం ఆలయం వద్దకు వస్తానని, నిజమైన హిందువు అయితే కెసిఆర్ రావాలన్నారు.

తనపేరుతో లేఖ సృష్టించి వరదసాయాన్ని నిలిపివేయించిన కెసిఆర్ అబద్దాల పుట్ట అన్నారు. పార్టీ నాయకులు డికె అరుణ, ఎంపి సోయం బాపూరావు తదితరులతో కలసి ఆయన గురువారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే వరద బాధితులకు ఇంటికి రూ.25 వేలు ఇస్తామన్నారు. ఎంత నష్టం వస్తే అంత లెక్క గట్టి ఇస్తామన్నారు. నష్టపోయిన కార్లు, బైక్ లు ఇప్పిస్తామన్నారు. తన లేఖకు సంబంధించి విచారణచేయించాలని, లేకుంటే కేసీఆర్ చార్మినార్ బాగ్యలక్ష్మి ఆలయం వద్దకు రావాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. తాను వరద సాయం ఆపానని కేసీఆర్ నిరూపించాలన్నారు. వరద సాయం ఆపలేదని తాను అమ్మ వారిపై ప్రమాణం చేస్తానన్నారు. కేసీఆర్ ప్లాన్ ప్రకారమే తన పేరుతో లేటర్ రాయించారన్నారు. ఒక జాతీయ పార్టీ లేఖనే ఫోర్జరీ చేశారంటే... ఇక ప్రజల ఆస్తులకు భరోసా ఏంటి అన్నారు. కేసీఆర్ నిజంగా హిందువైతే.. నకిలీ లేఖపై ప్రమాణం చేయడానికి రేపు 12 గంటలకు ఆయన చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణానికి రావాలి.. లేదంటే క్షమాపణ చెప్పాలి' అని సంజయ్ డిమాండ్ చేశారు. 'కేసీఆర్ దేశ ద్రోహి.. ఆయనకి ఇంగితజ్ఞానం లేదు. భాగ్యనగరం దేశభక్తుల అడ్డా అన్నారు. బీజేపీ కార్యకర్తలు డ్రెస్సులు లేని ఖాకీలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీపై కేసీఆర్ వ్యాఖ్యలు దారుణం.. ప్రధానిని విమర్శించే అర్హత కేసీఆర్‌కు లేదన్నారు సీఎం కేసీఆర్‌కు బీజేపీ భయం పట్టుకుంది. ఎన్నికల్లో గెలవగానే ఆ ఫ్రంటూ.. ఈ ఫ్రంటూ అన్నారు. చివరకు టెంటు కూడా లేకుండా పోయింది. ఇప్పుడు మళ్లీ దుకాణం మొదలుపెట్టారు. రాష్ట్రంలో హిందువులను ఉండనిస్తారా లేదా అన్న ఆందోళన ఉందని, కేసీఆర్ ఎంఐఎంకి వత్తాసు పలుకుతున్నారు. రేపటి నుంచి కేసీఆర్ చరిత్ర బయటపెడతాం. కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ బండి సంజయ్ సవాలు విసిరారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని మేయర్ చేస్తే.. ప్రతి ఇంటికి 25 వేల రూపాయలు ఇస్తాం. వరద నష్టం అంచనా వేసి... నష్టాన్ని పూరిస్తాం. ప్రజల ఆస్తులకు భరోసా లేదన్నారు.'పింకీలు అంతా మంకీలే. తెలంగాణలో కచరాను సాఫ్ చేయాలని అనుకుంటున్నాం. పెడితే పెళ్లి కోరుతారు... లేకుంటే చావు కోరుతారు. 6 ఏళ్లలో టీఆర్ఎస్ ఏం చేసిందో చెప్పాలి. టీఆర్ఎస్ గత ఎన్నికల మ్యానిఫెస్టో వెబ్‌సైట్‌లో లేకుండా చేసినా.. మా దగ్గర ఉంది. బీజేపీ 370 ఆర్టికల్ రద్దు చేసింది. రామ మందిర నిర్మాణం చేపట్టింది. సీఏఏ అమలు చేశాం. ముస్లిం మహిళలను కాపాడటానికి ట్రిపుల్ తాలక్‌ని రద్దు చేశాం. హరితహారం, రైతు వేదికకు కేంద్రమే నిధులు ఇచ్చింది' అన్నారు సంజయ్. సీఎం కేసీఆర్ కు బీజేపీ భయం పట్టుకుందన్నారు. కేసీఆర్ ను చూసి తెలుగు ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. చాయ్ పే చర్చా కాక.. మందు పే చర్చా పెట్టమంటావా? అని కేసీఆర్ ను ప్రశ్నించారు. కేసీఆర్ ఫోటో పెట్టి మందు పే చర్చ పెడ్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ కు వైన్సు, బార్లే మిగులుతాయ న్నారు. హిందు దేవాలయాలపై దాడులు కేసీఆర్ కు కనపడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్.. హైదరాబాద్ ను ఎంఐఎంకు అప్పగించాల నుకుంటున్నావా? అని అన్నారు. కేసీఆర్ పక్కా దేశ ద్రోహి అన్నారు. తెలంగాణలో హిందువుల్ని బతకనివ్వవా కేసీఆర్ అనిప్రశ్నించారు. ఎవరి ఓట్ల కోసం కేసీఆర్.. దేశాన్ని తక్కు చేసి మాట్లాడుతున్నారో చెప్పాలన్నారు. దేశాన్ని తక్కువ చేసి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నావా అని కేసీఆర్ ను ప్రశ్నించారు. హామీలు నెరవేర్చుంటే మేనిఫెస్టో ఎందుకు డిలీట్ చేశారన్నారు. బీజేపీ మేయర్ ను గెలిపించాలన్నారు.

భవన నిర్మాణకార్మికులకు ప్రభుత్వం అండ

ఇంటికే ప్రభుత్వ పథకాలు అందచేస్తామన్న మంత్రి

న్యూఢిల్లీ,నవంబర్19(ఆర్ఎన్ఎ):భవన నిర్మాణ కార్మికుల కోసం ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ పంపిణీ చేస్తామని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్మాణ కార్మికులు క్యూలో నిలబడాల్సిన అవసరం లేదని, 1076 హెల్ప్‌లైన్ ద్వారా డోర్ స్టెప్ డెలివరీ సర్వీస్ ప్రారంభమైందని చెప్పారు. ప్రస్తుతం ఇంటి పనుల ద్వారా నిర్మాణ కార్మికుల (ప్రభుత్వ పథకాల కోసం) రిజిస్ట్రేషన్ చేయాలని నిర్ణయించారు. '1076' హెల్ప్ లైన్ పై నేటి నుంచి సర్వీస్ ప్రారంభం కానుంది. ఇప్పుడు ఏ నిర్మాణ కార్మికుడు కూడా ప్రభుత్వ కార్యాలయాల వద్ద పొడవైన క్యూల్లో నిలబడాల్సిన అవసరం లేదని విలేకరుల సమావేశంలో తెలిపారు. హెల్ప్‌లైన్‌ను సంప్రదిస్తే ప్రభుత్వ అధికారి తగిన సమయంలో కార్మికుల ఇండ్లకు వెళ్లి అవసరమైన పత్రాలన్నీ అప్‌లోడ్ చేస్తారని, మొబైల్ నంబర్‌కు వెరిఫికేషన్ ఎస్ఎంఎస్ వస్తుందన్నారు. పరిశీలన అనంతరం దరఖాస్తును ఆమోదిస్తారన్నారు. కొత్తగా నియమించబడిన కార్మిక శాఖ మొదటి సమీక్షా సమావేశాన్ని మంత్రిగా నిర్వహించారు.

రివర్స్ టెండరింగ్‌తో 108 కోట్లు ఆదా

-డిప్యూటి సిఎం నారాయణస్వామి వెల్లడి

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వం 108 కోట్ల రూపాయలు ఆదా చేసిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గతంలో మద్యం షాపులు రెంట్‌కు తీసుకున్నామని, ఇదే విషయాన్ని సీఎం వైఎస్ జగన్ దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీంతో ఆయన మద్యం షాపులపై రివర్స్ టెండరింగ్ వేయాలని ఆదేశించారన్నారు. సీఎం జగన్ ఆదేశం మేరకు మద్యం దుకాణాలపై రివర్స్ టెండరింగ్ వేశామన్నారు. ఈ నేపథ్యంలో గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది బెల్టు షాపుల రెంట్‌పై దాదాపు 108 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి మిగిలాయని వెల్లడించారు. 2019-20లో షాపులకు 671.04 కోట్ల రూపాయల రెంటు చెల్లించామని చెప్పారు. అదే రివర్స్ టెండరింగ్ ద్వారా 2020-21 ఏడాది కేవలం 562.2 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించామని తెలిపారు. అంటే దాదాపు 16.22 శాతం ప్రభుత్వ నిధులు ఆదా చేశామన్నారు. అంతేగాక మద్యపానం తగ్గించడం వల్ల రాష్ట్రంలో నేరాలు ప్రమాదాలు బాగా తగ్గాయని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై దిగొచ్చిన సర్కార్ 21న ఆందోళనను విరమిస్తున్నట్లు సంఘాలు ప్రకటన

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): మొత్తానికి టీచర్ల దెబ్బకు ఏపీ ప్రభుత్వం దిగొచ్చింది. తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఈనెల 21 న జిల్లా విద్యాశాఖాధికారుల ఆఫీసుల ముందు నిర్వహించాలని అనుకున్న ఆందోళనను విరమించుకున్నట్లు ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రకటించింది. ఇంతకీ విషయం ఏమిటంటే ఉపాధ్యాయుల బదిలీ నిబంధనల్లో మార్పులు బదిలీల కౌన్సిలింగ్ ను మాన్యువల్ గా నిర్వహించాలని ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ÷-ఖఆన్ లైన్లో విద్యార్థుల నమోదు విషయంలో తప్పులపై హెడ్ మాస్టర్లు అప్పీలు చేస్తే పరిష్కరించాలనే డిమాండ్లు చేస్తున్నారు.అయితే వీరి డిమాండ్ల విషయంలో ప్రభుత్వం పెద్దగా సీరియస్ గా తీసుకోలేదు. పైగా ఉపాధ్యాయుల డిమాండ్లంటే లెక్కలేనట్లు ప్రభుత్వం వ్యవహరించింది. దాంతో ఈనెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సమాఖ్య పిలిపిచ్చింది. దాంతో ఉలిక్కిపడిన ప్రభుత్వం డ్యామేజీ కంట్రోలులో భాగంగా వెంటనే సమాఖ్య నేతలతో సమావేశం నిర్వహించింది. విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాఖ్య నేతలకు చర్చలు జరిగాయి. పాఠశాల ప్రాంత పాయింట్లను 8 నుండి 11 ఏళ్ళకు పెంచుతామని సర్వీసు పాయింట్లను 31 ఏళ్ళకు పెంచుతామని మంత్రి హామీ ఇచ్చారు. అలాటే బదిలీల కౌన్సిలింగ్ ను మాన్యువల్ గా నిర్వహించటంపైన కూడా సానుకూలంగా స్పందించింది. బదిలీలపై కొత్తగా రూపొందించిన సాఫ్ట్ వేర్ పై అందరికీ డెమో ఇస్తామన్నారు మంత్రి. అ డెమో గనుక నేతలకు నచ్చకపోతే మాన్యువల్ గానే చేస్తామని హామీ ఇచ్చారు. దాంతో తమ నిరసనను విరమించుకున్నది సమాఖ్య.

శాస్త్రోక్తంగా శ్రీ పద్మావతి అమ్మవారి పంచమీతీర్థం

అశ్వవాహనంపై కల్కి అలంకారంలో ఊరేగిన అమ్మవారు

తిరుపతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో గురువారంఉదయం జరిగిన పంచమీతీర్థం వైభవంగా నిర్వహించారు. శ్రీవారి ఆలయం నుంచి తీసుకుని వచ్చిన సారెను ఊరేగింపుగా చేశారు. అమ్మవారి ఆలయంలోనే పంచమీతీర్థం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఇదిలావుంటే బుధవారం రాత్రి అమ్మవారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై దర్శనమిచ్చారు. ఆలయం వద్దగల వాహన మండపంలో రాత్రి 7 నుండి 8 గంటల వరకు అమ్మవారి వాహనసేవ ఏకాంతంగా జరిగింది. అశ్వం వేగంగా పరిగెత్తే అందమైన జంతువు. అందుకే ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా అభివర్ణిస్తున్నాయి. అలమేలుమంగ అన్ని కోరికలను తీర్చడంలో ఒకే ఒక ఉపాయంగా, సౌభాగ్యంగా అర్థ వాఙ్మయం తెలియజేస్తోంది. పద్మావతీ శ్రీనివాసుల తొలిచూపు వేళ, ప్రణయవేళ, పరిణయవేళ సాక్షిగా అశ్వం నిలిచింది. పరమాత్ముడైన హరి పట్టపురాణి అలమేలుమంగ అశ్వవాహన సేవాభాగ్యాన్ని పొందుతున్న భక్తులకు కలిదోషాలను తొలగిస్తుంది. వాహనసేవలో శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, ఈవో డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, బోర్డు సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, జెఈవో పి.బసంత్ కుమార్ దంపతులు, సివిఎస్వో గోపీనాథ్ జెట్టి, సిఇ రమేష్‌రెడ్డి, అదనపు సివిఎస్వో శివకుమార్ రెడ్డి, విఎస్వో బాలిరెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో ఝాన్సీరాణి, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, ఏఈవో సుబ్రమణ్యం, కంకణభట్టార్ వేంపల్లి శ్రీనివాసులు, అలంకార భట్టార్ ఎం.జి.రామచంద్రన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా అమ్మవారికి సారెను ఊరేగింపుగా తీసుకుని వచ్చిన టిటిడి ఇవో తదితరులు

బాబా ఆలయాలకు పోటెత్తిన భక్తులు

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): కార్తీకమాసం గురువారాన్ని పురస్కరించుకుని నగరంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శివుడికి ఆరాధనలు, అర్చనలు, అభిషేకాలు కొనసాగాయి.

సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే పుణ్యస్నానాలు ఆచరిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్తీక మాసం గురువారంకావడంతో భక్తులు అధికంగా బాబా ఆలయాలకు తరలివచ్చారు. శైవాలయాల్లో స్వామివారికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు, ఉమామహేశ్వర వ్రతాలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు.

గ్రేటర్ ఎన్నికల్లో పొత్తులపై చర్చలు

జనసేనతో చర్చించనున్న బండి సంజయ్

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): రాజధానిలో రాజకీయం వేడెక్కింది. జీహెచ్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో ప్రధాన పార్టీలన్నీ రాజకీయ రణరంగంలోకి దిగాయి. ఎత్తులకు పైఎత్తులు వేస్తూ గ్రేటర్ పీఠాన్ని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తున్నాయి. టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం ప్రధాన పార్టీలుగా బరిలో నిలవగా.. పవన్ కళ్యాన్ నేతృత్వంలోనే జనసేన పార్టీ కాస్త ఆలస్యంలో రంగంలోకి దిగింది. గ్రేటర్ ఎన్నికల్లో తాము పోటీచేస్తున్నామని పవన్ ఇటీవల ప్రకటించారు. అయితే బీజేపీ- జనసేన మధ్య మధ్య పొత్తు మాత్రం ఉండదని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. అయితే వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని జనసేన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం బీజేపీ చీఫ్ బండి సంజయ్‌తో పవన్ భేటీ కానున్నారు. ఈ విషయాన్ని జనసేన తన ట్విటర్ ఖాతా ద్వారా తెలిపింది. గ్రేటర్‌లో పొత్తు గురించి ఇరువురు నేతలు చర్చించనున్నారు. దీనిపై ఇరు పార్టీల నేతల భేటీ అనంతరం అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. అయితే జనసేనతో పొత్తుపై బీజేపీ ఏ విధంగా స్పందిస్తుంది ఆసక్తికరంగా మారింది. ఇక ఇప్పటికే అభ్యర్థుల జాబితాను బీజేపీ సిద్ధం చేయగా.. పొత్తు అనంతరం ఏ విధంగా మార్పులు చేస్తారనేది తెలియాల్సి ఉంది. మరోవైపు జనసేనతో ఎలాంటి పొత్తు ఉండబోదని సంజయ్ ఇదివరకే ప్రకటించారు. తాజాగా పవన్ ప్రకటన నేపథ్యంలో ఇరుపార్టీల మధ్య పొత్తు వ్యవహారం సందిగ్ధంలో పడింది. అయితే పవన్ కల్యాణ్‌తో బండి సంజయ్ భేటీ ఉంటుందని జనసేన ప్రకటన బీజేపీ నేతలను షాకింగ్‌కు గురిచేసింది. తమకు తెలియకుండానే పవన్ మీడియాకు లీకులిస్తున్నారని ఆ పార్టీ నేతలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పవన్ తీరుపై బీజేపీ నేతల అసంతృప్తిగా ఉన్నారు. మరోవైపు భేటీపై బండి సంజయ్ ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు. గ్రేటర్ ఎన్నికల్లో జనసేనతో పొత్తు ఉండదని బీజేపీ ఇప్పటికే ప్రకటించింది. ఇక పవన్‌తో దోస్తీకి దూరంగా ఉండాలని పలువురు బీజేపీ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

కావాలనే స్థానిక ఎన్నికలపై మడతపేచీలు

మాజీఎంపి జేసి దివాకర్ రెడ్డి సంచలన ఆరోపణ

అనంతపురం,నవంబర్19(ఆర్ఎన్ఎ): స్థానిక సంస్థల ఎన్నికలను ఏపీ సర్కార్ ఆలస్యం చేయడం వెనక ఎత్తుగడ ఉందని మాజీ ఎంపీ జేసి దివాకర్ రెడ్డి అన్నారు. కావాలనే ఎన్నికలను ఆలస్యం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలం ఉన్నంత వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగవని కుండబద్దలు కొట్టారు.

జస్టిస్ కనగరాజ్‌ను ఎన్నికల కమిషనర్‌గా నియమించుకుని ఏకగ్రీవం చేసుకునే ఎత్తుగడలో భాగంగానే ప్రభుత్వం ఇలా చేస్తోందన్నారు. పంతం, పట్టింపుతో ఈ ప్రభుత్వం పోతోందని, ఎన్నికల కమిషనర్‌గా కనగరాజ్‌ను నియమించుకున్నాక ఇష్టానుసారం ఎన్నికలు జరుపుతారన్నారు. గతంలో ఏకగ్రీవమైన వాటన్నింటిని కరెక్ట్ అంటూ కనగరాజుతో ఆదేశాలు వచ్చేలా చేస్తారన్నారు.

ప్రతిపక్ష పార్టీలు నామినేషన్లు వేస్తే పోలీసు బలంతో బెదరింపులకు గురిచేసి విత్ డ్రా చేయిస్తారన్నారు. తలనొప్పి, జ్వరం, క్యాంపుల పేరుతో ఎన్నికల కమిషన్ నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌లకు అధికారులు హాజరవ్వరని అన్నారు. నామినేషన్ పద్ధతిలో ముఖ్యమంత్రి నామినేట్ చేస్తే బెటర్ అన్నారు. ప్రజాభిమానం తమకు ఉన్నా... వన్ సైడ్‌గా జరుగుతాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు పోటీ చేయకపోవడమే బెటర్ అని.. ఒకవేళ ఎన్నికల్లో గెలిచినా ఏదో ఒక కేసు పెట్టి లోపల వేస్తారని ఆరోపించారు.

పాల ఉత్పత్తిలో ఆదిలాబాద్‌ను అగ్రభాగాన నిలుపుదాం

మంచిర్యాల, నవంబర్ 19: పాల ఉత్పత్తిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలుపుతామని, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ లోక భూమారెడ్డి అన్నారు. గురువారం ఆయన మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావుతో కలిసి మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో నిర్మించిన విజయ డెయిరీ మిల్క్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 కోట్ల రూపాయలతో 20 వేల లీటర్ల సామర్థ్యంతో పాల కేంద్రాన్ని నిర్మించామన్నారు.ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని, తద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఇప్పటికి ఉమ్మడి జిల్లాలో నిర్మాణమవుతున్న పాల కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోదేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎంస్ చైర్మన్ తిప్పని లింగన్న, మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, డీడీ మల్లికార్జున, మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మూతపడ్డ బద్రీనాథ్ ఆలయం

శీతాకాలం సందర్భంగా నిర్ణయం

డెహ్రాడూన్,నవంబర్19(ఆర్ఎన్ఎ): ఉత్తరాఖండ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బద్రీనాథ్ ఆలయ ద్వారాలను దేవస్థానం బోర్డు గురువారం మూసివేసింది. శీతాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటల 35 నిమిషాలకు ద్వారాలను మూసివేసినట్లు పేర్కొంది.ఈ సందర్భంగా ఉదయం 7 గంటలకు ఛార్‌దమ్ దేవస్థానం బోర్డు ముఖ్య కార్యనిర్వాహక అధికారి బీడీ సింగ్, బద్రీనాథ్ దామం ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఈశ్వరి ప్రసాద్ నంబూరితోపాటు తీర్థ పురోహితులు, వందలాది భక్తులు తలుపుల మూసివేత వేడుకల్లో పాల్గొన్నారు. మధ్య మహేశ్వర్ మందిర్ ఆలయ తలుపులను ఇవాళ ఉదయం 7 గంటలకు మూసివేశారు. కేథరీనాథ్ ఆలయం, గంగోత్రి ఆలయాలను ఇప్పటికే మూసివేశారు. జ్యోతిష్య కాలమానం ప్రకారం అక్టోబర్ 25న బద్రీనాథ్ ఆలయ ద్వారాలను మూసివేయాలని దేవస్థానం బోర్డు నిర్ణయం తీసుకుంది. ఉత్తరాఖండ్ సీఎం త్రివేంద్ర సింగ్ రావత్‌తోపాటు ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ మంగళవారం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించి అతిథి గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే.

మరో రెండుమూడు నెలల్లో కరోనా వ్యాక్సిన్

-పంపిణీకి రంగం సిద్ధం చేస్తున్నాం: హర్షవర్ధన్

న్యూఢిల్లీ,నవంబర్19(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాక్సిన్ అందుబాటుపై కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్ష వర్ధన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో 3 నుంచి 4 నెలల్లో వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందన్నారు. 2021లో మంచి వార్తను వింటామని అన్నారు. కరోనా అనంతరం హెల్త్ కేర్ అంశంపై ఫిక్కీ ఎఫ్ఎల్‌వో వెబినార్‌లో పాల్గొన్న హర్ష వర్ధన్ వ్యాక్సిన్ గురించి మాట్లాడారు. 'మరో మూడు నుంచి నాలుగు నెలల్లో కరోనా వ్యాక్సిన్ సిద్ధమవుతుందని నమ్మకంగా ఉన్నట్లు వెల్లడించారు. సైంటిఫిక్ డేటాను అనుసరించి టీకా పంపిణీ జరుగుతుందన్నారు. వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్‌లో వృద్ధులు, అనారోగ్యులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం. వ్యాక్సిన్ పంపిణీకి సంబంధించి బ్లూప్రింట్‌ను సిద్ధం చేయడానికి ఈ-వ్యాక్సిన్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను సృష్టించాం. వచ్చే ఏడాది అందరికీ మంచి జరుగుతుందని, చాలా మెరుగ్గా ఉంటుందని ఆశిస్తున్నాం' అని హర్ష వర్ధన్ పేర్కొన్నారు. మరోవైపు ప్రపంచంలో కరోనా కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. వ్యాక్సిన్ కోసం ప్రపంచం మొత్తం ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. కొన్ని దేశాల్లో ఇప్పటికే సెకండ్ వేవ్ మొదలైంది.కరోనా వైరస్ ను విజయవంతంగా ఎదుర్కొనేందుకు అనేక కంపెనీలు వ్యాక్సిన్ ను తయారు చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్లు వివిధ దశల్లో ట్రయల్స్‌లో ఉన్నా

ప్రజల్లో సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బిజెపి

ఆ పార్టీ వల్ల పైసా లాభం లేదు: ఎర్రబెల్లి

హైదరాబాద్,నవంబర్19(ఆర్ఎన్ఎ): ప్రజల్లో సెంటిమెంట్స్ ను రెచ్చగొట్టి జిహెచ్ఎంసి ఎన్నికల్లో లబ్ది పొందాలని బిజెపి చూస్తుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలతో ఓట్ల కోసం వచ్చే బిజెపి నాయకులకు గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన నగర ప్రజలను కోరారు. బిజెపి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని మీర్‌పేట్ డివిజన్ భరత్ ఫంక్షన్ హాలులో ఆయన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై ధ్వజమెత్తారు. కేంద్రంలోని బిజెపి వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని ఏనాడు పట్టించుకోని బిజెపి నేతలు ఓట్ల కోసం టిఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి తప్పుడు ప్రచారాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తేవాలని ఆయన పార్టీ నాయకులను కోరారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చొరవతో హైదరాబాద్ విశ్వనగరంగా రూపాంతరం చెందిందని, హైదరాబాద్ అభివృద్ధి ఒక్క టిఆర్ఎస్ తోనే సాధ్యమని ఎర్రబెల్లి అన్నారు. జిహెచ్ఎంసి ఎన్నికల్లో టిఆర్ఎస్ ఏకపక్ష విజయం సాధించడం ఖాయమని, వందకు పైగా సీట్లను గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో భాగంగా ఉప్పల్ డివిజన్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

బంతి కొత్తదైనా, పాతదైనా వికెట్లు తీయగలడు

బూమ్రాపై ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్

అడిలైడ్,నవంబర్19(ఆర్ఎన్ఎ): ఇండియా చివరిసారి 20181-19లో ఆస్ట్రేలియాలో పర్యటించినప్పుడు చారిత్రక టెస్ట్ సిరీస్ విజయాన్ని అందుకుంది. ఆ విజయంలో టీమిండియా పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కీలకపాత్ర పోషించాడు. సిరీస్‌లో మొత్తం 21 వికెట్లు తీసుకొని, ఆసీస్ స్పిన్నర్ నేథన్ లయన్‌తో కలిసి టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఇప్పుడు మరోసారి ఆస్ట్రేలియా టూర్‌కు టీమిండియా సిద్ధమైంది. ఈసారి కూడా బుమ్రా టాప్ ఫామ్‌లో ఉన్నాడు. ఐపీఎల్‌లో 27 వికెట్లు పడగొట్టి.. అత్యధిక వికెట్ల వీరుల జాబితాలో రెరడోస్థానంలో నిలిచాడు. దీంతో ఈసారి ఆస్ట్రేలియాలో టీమిండియా విజయావకాశాలు మరోసారి బుమ్రా ప్రదర్శనపైనే ఆధారపడ్డాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియా పేస్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నాడు. బుమ్రా యాక్షన్ ప్రత్యేకం. అతడు రోజు మొత్తం, సిరీస్ అంతా ఒకేలా పేస్‌ను మెయింటేన్ చేయగలడు. ఇండియాకు అతడే కీలకం. బంతి కొత్తదైనా, పాతదైనా అతడు వికెట్లు తీయగలడు. బుమ్రాను త్వరగా అలసిపోయేలా చేయాలి. అది కూడా తొలి రెరడు టెస్టుల్లోనే చేయాలి. అప్పుడే ఆస్ట్రేలియా సిరీస్ గెలవగలదు అని హేజిల్‌వుడ్ అభిప్రాయపడ్డాడు. ఇండియా పేస్ బౌలింగ్ అటాక్ చాలా మెరుగైందని అతనన్నాడు. ఇక ఇండియా, ఆస్ట్రేలియా సిరీస్ యాషెస్‌కు ఏమాత్రం తీసిపోదని కూడా హేజిల్‌వుడ్ అన్నాడు.

క్రిస్ మోరిస్‌ని తెచ్చుకున్నా కూడా ఫలితం లేదు

బెంగుళూరు,నవంబర్19(ఆర్ఎన్ఎ): ఈసారి ఐపీఎల్ లో ఎంతో బాగా ఆడిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చివరిలో తడబడడంతో ఫైనల్స్ కి వెళ్ళలేకపోయింది. దాంతో అభిమానులుకి నిరాశ ఎదురైరది. ఐపీఎల్ 2021 లో కొందరు ప్లేయర్స్ ని జట్టులోకి తీసుకోవడం ద్వారా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు సమస్యలు తొలగే అవకాశం ఉంది. ఐపీఎల్ 2020 లో ఒక ఓపెనర్ అయిన దేవ్‌దత్ పడిక్కల్ జట్టు కి ప్లస్ పాయింట్ గా నిలిచారు. కానీ ఇంకొక ఓపెనర్ సమస్య తీరలేదు. జోష్ ఫిలిప్, ఆరోన్ ఫించ్ ఆడినా కూడా పెద్దగా ఫలితాలు ఇవ్వలేదు. ఈ కారణంగా ఎలిమినేటర్ మ్యాచ్ లో విరాట్ కో÷-లహీ ఓపెనర్ గా ఆడారు. ఒకవేళ 240 టీ20ల్లో 145 స్ట్రైక్ రేట్‌తో 6500 రన్స్ చేసిన జేసన్ రాయ్ ని ఈసారి టీం లోకి తీసుకుంటే దేవ్‌దత్ పడిక్కల్ కి మంచి ఓపెనర్ తోడుగా దొరికే అవకాశం ఉంది. జట్టులో విరాట్ కో÷-లహీ, ఏబీ డివిలియర్స్ లాంటి స్టార్ బ్యాట్స్‌మెన్ ఉన్నా కూడా, నాలుగవ స్థానంలో లేదా ఐదవ స్థానంలో ఒక మంచి బ్యాట్స్‌మెన్ అవసరం ఉంది. బంగ్లాదేశ్ స్పిన్ ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉంటే మిడిల్ ఓవర్లలో జట్టు జోరు అందుకునే అవకాశాలు ఉంటాయి. పవర్ హిట్టర్ కార్లోస్ బ్రాత్‌వైట్ టీం లో ఉంటే మంచి ఫలితాలు దక్కే అవకాశాలు ఉన్నాయి. అంతే కాకుండా ఆరవ బౌలింగ్ ఆప్షన్ గా కూడా కార్లోస్ బ్రాత్‌వైట్ ఉపయోగపడతారు. అసలు రాయల్ ఛాలెంజర్స్ కి అతి పెద్ద సమస్య బౌలింగ్. ఉమేష్ యాదవ్, డేల్ స్టెయిన్ ఎక్కువగా పరుగులు ఇస్తుండడంతో వాళ్ళిద్దరినీ ఆడించే రిస్క్ కోహ్లీ తీసుకోలేదు. 10 కోట్లు పెట్టి క్రిస్ మోరిస్ ని తెచ్చుకున్నా కూడా ఫలితం లేదు. 9 మ్యాచ్ లలో 11 వికెట్స్ మాత్రమే తీయగలిగారు. అంతే కాకుండా క్రిస్ మోరిస్ కి గాయం అవ్వడంతో జట్టు ఇబ్బందులు ఎదుర్కొంది. పేస్ బౌలింగ్ విభాగానికి నాయకత్వం వహించగల ఒక ఫాస్ట్ బౌలర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అవసరం. ఇంగ్లీష్ పేసర్ లియామ్ ప్లంకెట్ అయితే ప్రస్తుతం జట్టు అవసరాలకి సరిపోతారు.

జిల్లాలో ఘనంగా ఇందిర జయంతి వేడుకలు

నివాళి అర్పించిన జిల్లా కాంగ్రెస్ నేతలు

కరీంనగర్,నవంబర్19(నేటినిజం ప్రతినిధి): ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధానికి ఘనంగా నివాళి అర్పించారు. ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమాలను జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతోపాటు నగరంలోని ఇందిరా చౌక్‌లో ఘనంగా నిర్వహించడం జరిగింది.

మొదట కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగరంలోని ఇందిరాచౌక్ లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, దివంగత ఇందిరా గాంధీ ఈ దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా సేవలు అందించి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, గరీబీ హటావో అనే నినాదంతో పాటు ఎన్నో ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చారని అన్నారు. ఈ దేశానికి ఒక దశ దిశ చూపించిన వీర వనిత అన్నారు. దేశ ఔన్నత్యం కోసం, ఐక్యత కోసం ప్రయత్నం చేస్తూ తన రక్తాన్ని ధార పోస్తే, నేడు కొన్నిమతతత్వ పార్టీలు ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి, తమ స్వార్థం కోసం దేశ ప్రజల మధ్య కులాలు మతాల పేరుతో చిచ్చు పెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అలాంటివారికి ఈ దేశ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు. నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప మహిళా మూర్తి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి అయిన ఇందిరాగాంధీ అన్నారు. ఇందిరా చౌక్ లో డి.పి.ఆర్ పేరుతో కాలయాపన చేస్తూ సుందరీకరణ పనులు ప్రారంభించక పోవడంలో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులు నిర్లక్ష్యం వహించడాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మరో నెల రోజుల లోపల ఈ కూడలి సుందరీకరణ పనులు ప్రారంభించక పోయినటయితే కాంగ్రెస్ పార్టీ పక్షాన చందాలు వేసుకొని ఇందిరా చౌక్,రాజీవ్ చౌక్ కూడలి సుందరీకరణ పనులు చేపడతామని అన్నారు. ఆ కార్యక్రమాన్ని అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి వి అంజన్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సమద్ నవాబ్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

పాడి పశువుల ఎంపికలో జాగ్రత్తలు పాటించాలి

పెట్టుబడికి కచ్చితంగా గిట్టుబాటు వచ్చేలా చూడాలి
పర్చేజ్ కమిటీలో అందరూ ఉండేలా చూడాలి
మహిళలకు పాడి పశువులు, గొర్రెల పంపిణీపై సిఎం జగన్ సమీక్ష

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): రైతులకు సాయం కోసం అందించే పశువుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్ సూచించారు. పెట్టుబడికి కచ్చితంగా గిట్టుబాటు రావాలని, అందుకనే జాతుల ఎంపికలో జాగ్రత్త వహించాలని తెలిపారు. పర్చేజ్ కమిటీ బలంగా ఉండాలని,ఆ కమిటీలో కచ్చితంగా సాంకేతిక నైపుణ్యం కలిగిన వారు ఉండాలన్నారు. బీమా సంస్థ ప్రతినిధితో పాటు, బ్యాంకర్ కూడా ఆ కమిటీలో సభ్యులుగా ఉండాలన్నారు. వెటర్నరీ సర్వీసులు కూడా బలోపేతం చేయాలని అంటూ... ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసుకోవాలని సీఎం సూచించారు. వైఎస్సార్ చేయూత, ఆసరా లబ్దిదారులైన మహిళలకు పాడి పశువులు, గొర్రెలు, మేకల పంపిణీపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. జిల్లాల వారీగా లబ్దిదారులు, వారికి ఇవ్వనున్న పాడి పశువులు తదితర అంశాలపై సీఎం నిశితంగా సమీక్షించారు. అధికారులు వివరాలను అందించారు. ఈ నెల 26 నుంచి తొలిదశలో పాడి పశువుల పంపిణీ జరగనుంది. వర్చువల్ విధానంలో 4 వేల గ్రామాల్లో పంపిణీని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. తొలుత ప్రకాశం, వైఎస్సార్ కడప, చిత్తూరు జిల్లాల్లో పంపిణీ చేయనున్నారు. తర్వాత దశల వారీగా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. 2,11,780 ఆవులు, 2,57,211 గేదెలు, 1,51,671 గొర్రెలు, 97,480 మేకల పంపిణీకి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. లబ్దిదారులకు ఇవ్వనున్న ప్రతి పశువునూ పశు సంవర్ధక శాఖ అధికారులు భౌతికంగా తనిఖీ చేయనున్నారు. లబ్దిదారుల జాబితాను ఆర్బీకేల పరిధిలో రిజిస్టర్ చేయనున్నారు. ప్రతి నెలా పశువు ఆరోగ్యాన్ని వైద్యుడు పరిశీలించనున్నారు. పాడి పశువుకు ఇచ్చే ఆరోగ్య కార్డులో ఎప్పటికప్పుడు పశు వైద్యులు వివరాలు నమోదు చేయనున్నారు. అలాగే పాడి పశువు ఇచ్చే పాల దిగుబడి కూడా నమోదు చేయనున్నారు. సమీక్ష సమావేశంలో సీఎం వైఎన్ జగన్ మాట్లాడుతూ పాడి పశువులకు ఎలాంటి సమస్య వచ్చినా ఆర్బీకేల పరిధిలో వెంటనే వాటికి వైద్యం అందాలని సీఎం ఆదేశించారు. ఆ స్థాయిలో అధికారులు సన్నద్ధం కావాలని నిర్దేశిరచారు. ఆర్బీకేల పరిధిలో ఏర్పాటు చేస్తున్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాలను పశువుల వైద్యానికి వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. కాల్ సెంటర్ల ఏర్పాటు చేసి వాటి ద్వారా వైద్యం అందేలా చూడాలి. పశుదాణా సక్రమంగా సరఫరా అయ్యేలా చూడాలి. పశు దాణాలో రసాయనాలు లేకుండా చూడాలన్నారు. సహజమైన పదార్థాలతో దాణా తయారయ్యేలా చూడాలి. రసాయనాలో కలుషితమైన ఆహారం కారణంగా క్యాన్సర్ లాంటి వ్యాధులు పెరుగుతున్నాయి. సేంద్రీయ పద్ధతులకు పెద్ద పీట వేయాలి. సేంద్రీయ పాలు, సేంద్రీయ మాంసం ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి. దీని వల్ల మరింత ధర లభించే అవకాశం ఉంటుంది. సేంద్రీయ పాల బ్రాండ్‌ను మరింత ప్రమోట్ చేయాలి. దీనిపై మహిళలకు మరింత అవగాహన కల్పించాలని సీఎం వైఎన్ జగన్ సూచించారు. ఇకపోతే చేయూత, ఆసరా పథకాల కింద గ్రామాల్లో మహిళలు ఏర్పాటు చేసుకున్న చిల్లర దుకాణాలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకూ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో కలిపి 78 వేల దుకాణాలు ప్రారంభం అయ్యాయని అధికారులు తెలిపారు. చేయూత కింద

కొత్తగా లబ్ది పొందిన 2.78 లక్షల మంది నుంచి కూడా ఆప్షన్లు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. వారు కూడా సుస్థిర జీవనోపాధి పొందేలా చూడాలని సీఎం వైఎస్ జగన్ నిర్దేశిరచారు.

గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్ఐ సౌమ్య రెడ్డి

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 19 (నేటినిజం ప్రతినిధి):సీసీ కెమెరాలతో నేరాలను అరికట్టవచ్చని వేములవాడ రూరల్ ఎస్ఐ సౌమ్య రెడ్డి అన్నారు. వేములవాడ మండలం నాగయ్యపల్లి గ్రామంలో సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సౌమ్య రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో గ్రామాలలో దొంగతనం కేసులు ఎక్కువగా వస్తున్నాయని, గ్రామాలలో సీసీ కెమెరాలు ఉన్నట్లైతే దొంగలను క్షణాల్లో పట్టుకోవచ్చని తెలిపారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వేములవాడ రూరల్ గ్రామాలలో ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలను అమార్చుకోవలని కోరారు..సీసీ కెమెరాలకోసనీ మేము కూడా సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమన్, కార్యదర్శి జీవన్, వార్డు సబ్యులు జంగం నరేష్,రొండి అంజయ్య,చెట్టిపెల్లి మల్లారెడ్డి, అచ్చ శంకర్, అచ్చ క్రాంతి కుమార్, కొమురయ్య గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు..

మొబైల్ టేస్టీ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ,కౌన్సిలర్ ఉమారాణి

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 19 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ముందు మొబైల్ టేస్టీ ఫుడ్ కోర్ట్ ను గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థ పు మాధవి రాజు ,కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు రుచి కరమైన మేలైన అల్పాహా రాన్ని అందిస్తూ దిన దిన ఫుడ్ కోర్ట్ అభివృద్ధి చెందుతూ ఆ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరు కుంటున్నామని అన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధు రాజేందర్ ,కౌన్సిలర్లు గోలి మహేష్ నిమ్మ శెట్టి విజయ్ ,ముప్పిడి సునంద , టిఆర్ఎస్ నాయకులు క్రాంతి కుమార్ ,నామాల లక్ష్మీరాజు ,కుమ్మరి శ్రీని వాస్, పొలాస నరేంద్ర, చంద్రశేఖర్ ,కృష్ణ, బాలరాజు ,శంకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

యువతకు యువ ఫౌండేషన్ అండగా నిలవడం హర్షణీయం

టౌన్ ఎస్ఐ రామచంద్రం గౌడ్
యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్లు పంపిణీ

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 19 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణం లో శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం పరిసర ప్రాంతంలో మరియు పట్టణం లో అక్కడక్కడ పడుకొని చలి తీవ్రతకు తట్టుకోలేక వున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వేములవాడ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామచంద్రం గౌడ్ మాట్లాడుతూ యువ ఫౌండేషన్ వారు ఇలాంటి మంచి కార్యక్రమం చేయటం అభినందనీయం అని అన్నారు,యువత కు యువ ఫౌండేషన్ వారు ఆదర్శం గా నిలుస్తున్నారు అని అన్నారు.యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చలి తీవ్రత ఎక్కువ అవుతుంది కాబట్టి యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు,మీ మీ ఏరియాలలో ఎవరైనా అభాగ్యులు ఉంటే వారికి కప్పుకోడానికి మీ వద్ద వున్న పాత దుప్పట్లు లేదా కొత్తవి ఇచ్చి మానవత్వం చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వేములవాడ టౌన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామచంద్రం గౌడ్, యువ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు బొంగాని శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, కోశాధికారి తడుక గణేష్,సభ్యులు నవీన్,వివేక్, పర్శరాము,రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కొడాలి నాని వ్యాఖ్యలపై గవర్నర్‌కు ఫిర్యాదు

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): మంత్రి కొడాలి వ్యాఖ్యలపై గవర్నర్ హరిచందన్‌కు ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఫిర్యాదు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఎస్ఇసిపై నాని చేసిన వ్యాఖ్యల క్లిప్పింగ్స్‌ను రమేష్‌కుమార్ గవర్నర్‌కు పంపారు. ప్రభుత్వంతో, అధికార యంత్రాంగంతో ఎన్నికల నిర్వహణపై సంప్రదింపులు జరుపుతుంటే ఉద్దేశపూర్వకంగా కొడాలి నాని విమర్శలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉద్యోగులను ఎన్నికల కమిషన్‌కు వ్యతిరేకంగా రెచ్చగొట్టే విధంగా కొడాలి నాని మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే నానిపై చర్యలు తీసుకోవాలని రమేష్‌కుమార్ గవర్నర్‌ను కోరారు.

ఘనంగా ఇందిరాగాంధీ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్లా, నవంబర్ 19 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ ఆది శ్రీనన్న నివాసంలో గురువారం దివంగత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ గరీబీ హటావో అనే నినాదం ఇప్పటి వరకు కూడా పేద ప్రజలకు వర్తిస్తుందన్నారు అంతేకాకుండా ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీ చూపిన ధైర్యం మరువలేనిదన్నారు

ఆనాడు భారతదేశంలో పేద ప్రజల కోసం పోరాటం చేసి చివరికి అసువులు బాసిన మహానేత గా శ్రీమతి ఇందిరాగాంధీని కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, కొలకని రాజు, వస్తాది కృష్ణ, రాజు, సాయి శివ, తదితరులు పాల్గొన్నారు

సొంతూరు గౌరవం నిలబెడతానని అన్నా

అమ్మానాన్నలకు ఇచ్చిన మాట నిజం చేస్తున్నా
పంజాబ్ ఎన్నికల ఐకాన్‌గా నియామకంపై సోనూసూద్ వ్యాఖ్య

ముంబయి,నవంబర్19(ఆర్ఎన్ఎ): ప్రజల ప్రేమ, నమ్మకాన్ని మోసేంత శక్తి ఎక్కడి నుంచి వస్తుందో తనకే తెలియదని బాలీవుడ్ నటుడు సోనూసూద్ అన్నారు. తన అమ్మానాన్న గర్వపడేలా చేస్తానని వాళ్లకు ఎప్పుడో మాటిచ్చానని ఆయన అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సోనూసూద్‌ను పంజాబ్ ఎన్నికల ఐకాన్‌గా గుర్తించిన తర్వాత ఆయన తొలిసారిగా తన అమ్మానాన్న గురించి మాట్లాడారు. ఇంతకాలం వాళ్లను ఎంతగానో మిస్సయ్యానని భావోద్వేగానికి గురయ్యారు. ఇటీవల ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సోనూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. మా స్వస్థలం పంజాబ్‌లోని 'మోగా'లో మీబిడ్డ గురించి గొప్పగా చర్చించుకునేలా చేస్తానని మా తల్లిదండ్రులకు చెప్తూ ఉండేవాడిని. ఇప్పుడు నాకు దక్కిన ఈ ఆదరణ అమ్మానాన్న ఆశీర్వాద ఫలమే అని సోనూసూద్ అన్నారు. పంజాబ్ ఎన్నికల సంఘం ఐకాన్‌గా ప్రభుత్వం గుర్తించడంపై సోనూ మాట్లాడుతూ.. ఇప్పుడు అమ్మానాన్న తనను చూసి ఎంతో సంతోషిస్తుంటారని చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. నిజానికి ఇది చాలా పెద్ద బాధ్యత. ఈ బాధ్యతను నేను మోయగలనన్నే విశ్వసిస్తున్నాను. ఇంతమంది ప్రేమ, అభిమానాలు భరించే శక్తి ఎక్కడి నుంచి వస్తుందో నాకే తెలియదు. కానీ.. తనలో బలం, ధైర్యం ఉన్నంతకాలం ఎంతటి బాధ్యతనైనా మోస్తాను. అయితే.. ప్రజలను నన్ను నమ్మారు. అందుకే వాళ్ల నమ్మాకానికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నా అని సోనూసూద్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారి దెబ్బకు ప్రపంచం మొత్తం అతలాకుతలమైపోయింది. అన్నిరకాల రంగాలు తీవ్ర నష్టాలను చవి చూశాయి. ముఖ్యంగా వలస కార్మికుల పరిస్థితి మరీ దయనీయంగా మారింది. చాలామంది తిండిలేక ప్రాణాలు కోల్పోయారు. ఆ పరిస్థితుల్లో బాలీవుడ్ నటుడు సోనూసూద్ వాళ్లను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. విదేశాల్లో చిక్కుకున్న కార్మికులను స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రత్యేకంగా విమానాలు ఏర్పాటు చేయించాడు. ఉద్యోగాలు కోల్పోయిన వారు, విద్యార్థులు, నిరుపేదలు, అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్నవారు ఇలా.. ఎంతోమందికి ఆయన సాయం చేసి ఆపద్బాంధవుడయ్యారు. దీంతో సోనూసూద్ ప్రజల గుండెల్లో హీరోగా నిలిచిపోయారు.

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు కార్మిక సంఘాల మద్దతు

హైదరాబాద్, నవంబర్ 19: జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్మిక సంఘాలు టీఆర్ఎస్ పార్టీకి మద్దతును ప్రకటించాయి. సార్వత్రిక సమ్మె నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ ఉద్యోగులు నేడు సమావేశమయ్యారు. భేటీ అనంతరం కార్మిక సంఘాలు టీఆర్ఎస్‌కు మద్దతినిస్తూ తీర్మానం చేశాయి. సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని చేపట్టిన ప్రచారంలో భాగంగా సంచార్ భవన్, తెలంగాణ సర్కిల్ ఆఫీస్ ముందు భోజన విరామ సమయంలో గేట్ మీటింగ్‌ను ఉద్దేశించి టీఆర్ఎస్ నాయకులు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బి. వినోద్ కుమార్ మాట్లాడారు. ఈ నెల 26న కార్మిక సంఘాలు నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. మోడీ ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దేశానికి వెన్నెముఖ అయిన ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బీఎస్ఎన్ఎల్‌కు 4జీ సర్వీసులను ప్రారంబించేందుకు కేంద్ర ప్రభుత్వం వెంటనే అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏ.రాజమౌళి, ఎన్ఎఫ్టీఈ రాష్ట్ర కార్యదర్శి జూలపల్లి సంపత్ రావు, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి.సాంబశివరావు, బీఎస్ఎన్ఎల్ రాష్ట్ర కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం తరలింపు వెనక చంద్రబాబు

టిడిపి వారే మద్యం మాఫియాలో ఉన్నారు: మంత్రి

అమరావతి,నవంబర్19(ఆర్ఎన్ఎ): అక్రమ మద్యం తరలింపు వెనుక చంద్రబాబు హస్తం ఉందని టీడీపీ అధినేత చంద్రబాబుపై ఏపీ ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణ స్వామి ఆరోపణలు గుప్పించారు. 80 శాతం లిక్కర్ స్మగ్లింగు టీడీపీకి చెందినవారే చేస్తున్నారని వ్యాఖ్యానించారు... డ్రైవర్లు, క్లీనర్లపై కాకుండా స్మగ్లింగ్ చేస్తున్న వాహన యజమానిపై కేసులు పెట్టాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఏ పార్టీ నాయకులు వీటి వెనుక ఉన్నా సహించేది లేదని స్పష్టం చేసిన ఎక్సైజ్ మంత్రి.. మద్యపాన నిషేధం కావాలా..? వద్దా..? అనేది చంద్రబాబు స్పష్టం చేయాలని డిమాండ్